# వాస్తవ నేస్తం

తెలుగు దిన పత్రిక

ప్రతి సిరా చుక్కలో - వాస్తవం పక్కా..



విలేకరులు కావలెను

http://vaasthavanestham.com

వాస్తవ నేస్తం తెలుగు దిన పత్రిక

సంప్రదించండి

తెలంగాణ 8099779988

ఆంధ్రప్రదేశ్ 9985337979

తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల్లో

వాస్తవ నేస్తం దిన పత్రికలో పనిచేయుటకు ఉత్సాహవంతులైన

- జిల్లా బ్యూరో చీఫ్‌లు
- జిల్లా స్టాఫ్ రిపోర్టర్లు
- నియోజకవర్గ ఇన్‌చార్జ్‌లు
- మండల రిపోర్టర్లు కావలెను



సంపుటి : 2 సంచిక : 218 గురువారం 15 ఫిబ్రవరి 2024 పేజీలు : 8 వెల : 5/-

Published form Adilabad, Circulated by Hyderabad, Rangareddy, Medak, Sangareddy, Siddipet, Nalgonda, Medchal Malkajgiri


# రికార్డు స్థాయిలో వీసీలకు దరఖాస్తులు



- తెలంగాణ యూనివర్సిటీల వీసీలకు దరఖాస్తుల వెల్లువ.. రికార్డు స్థాయిలో అప్లికేషన్లు..
- వైస్ చాన్సలర్ల పదవీకాలం ముగియనుండటంతో జోరుగా కొత్త వీసీ నియామకం ప్రక్రియ
- పది యూనివర్సిటీలకు సంబంధించి వీసీ పోస్టుల కోసం హైయర్ ఎడ్యూకేషన్ కౌన్సిల్ దరఖాస్తులు
- పది విశ్వవిద్యాలయాలకు గానూ 1,382 దరఖాస్తులు

తెలంగాణ రాష్ట్రంలోని యూనివర్సిటీల వైస్ చాన్సలర్ల పదవీకాలం ముగియనుండటంతో కొత్త వీసీ నియామకం ప్రక్రియ జోరుగా కొనసాగుతుంది. తెలంగాణలోని యూనివర్సిటీల్లో వైస్ చాన్సలర్ల నియామకానికి నోటిఫికేషన్ జారీచేసింది. పది యూనివర్సిటీలకు సంబంధించి వీసీ పోస్టుల కోసం హైయర్ ఎడ్యూకేషన్ కౌన్సిల్ దరఖాస్తులు స్వీకరించింది. దీంతో పెద్ద ఎత్తున దరఖాస్తులు వెల్లువెత్తాయి.

**యూనివర్సిటీల వారీగా వచ్చిన అప్లికేషన్లు**

- ఉస్మానియా యూనివర్సిటీ: 193
- మహాత్మాగాంధీ యూనివర్సిటీ: 157
- తెలంగాణ యూనివర్సిటీ : 135
- అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ: 208
- పాలమూరు యూనివర్సిటీ: 159
- శాతవాహన యూనివర్సిటీ: 158
- పొట్టి శ్రీరాములు యూనివర్సిటీ: 66
- జేఎన్‌టీయూ-హైదరాబాద్: 106
- జేఎన్ఏఎఫ్ఏయూ: 51

## బీజేపీఎల్పీ నేతగా ఏలేటి మహేశ్వర్ రెడ్డి

- బీజేపీ శాసన సభా పక్ష నేతగా ఏలేటి మహేశ్వర్ రెడ్డి
- మహేశ్వర్ రెడ్డిని బీజేఎల్పీగా ప్రకటించిన కిషన్ రెడ్డి
- ఉపనేతలుగా పాయల్ శంకర్, వెంకటరమణా రెడ్డి
- శాసన మండలి పక్షనేతగా ఏవీఎన్ రెడ్డి నియామకం



**హైదరాబాద్:**

బీజేపీ ఫ్లోర్ లీడర్‌గా ఏలేటీ మహేశ్వరరెడ్డిని ఆ పార్టీ హై కమాండ్ బుధవారం నాడు అధికారికంగా ప్రకటించింది. ఫ్లోర్ లీడర్‌తో పాటు మిగతా సభ్యులను కూడా అధిష్ఠానం నియమించింది. డిప్యూటీ ఫ్లోర్ లీడర్‌గా పాయల్ శంకర్, చీఫ్ విప్‌గా పాల్వాయి హరీష్ బాబు, విప్‌గా ధన్ పాల్ సూర్యనారాయణ, ట్రెజరర్‌గా పైడి రాకేష్ రెడ్డి, ఆఫీస్ సెక్రటరీగా రామారావు పాటిల్‌ను బీజేపీ హై కమాండ్ నియమించింది. అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ మొత్తం 8 స్థానాల్లో గెలవగా... అందులో ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలోనే అత్యధికంగా నాలుగు స్థానాలను దక్కించుకుంది. -మిగతా3లో

# అధికారంలో పదేళ్లు ఉంటా



- పదేళ్లు ఈ ముఖ్యమంత్రి బాధ్యతల్లోనే ఉంటాను
- 2022లో నోటిఫికేషన్ వస్తే 22 నెలలుగా ఉద్యోగ నియామకాలు చేపట్టలేదు
- ఒక్కొక్క సమస్యను పరిష్కరించుకుంటూ ఉద్యోగాలు కల్పిస్తున్నాం
- 'టీఎస్‌పీఎస్సీని ప్రక్షాళన చేశాం.
- బీఆర్ఎస్ పాలనలో యువతకు తీవ్ర అన్యాయం జరిగింది.
- నిరుద్యోగులు ఎవరూ అధైర్యపడవద్దు... మీ సమస్యలను పరిష్కరిస్తామని సీఎం హామీ
- సీఎంగా ప్రమాణం చేసినప్పుడు ఎంతగా సంతోషించానో... నియామక పత్రాలు ఇస్తున్నప్పుడు అంతే ఆనందం ఉందన్న సీఎం
- ఉద్యోగాలు పొందిన వారి కళ్లలో ఆనందం చూస్తేనే తనకు నిద్రపడుతుందన్న రేవంత్ రెడ్డి
- కంచర గాడిదను ఇంటికి పంపించి రేసు గుర్రాన్ని తెచ్చుకున్నామని ఓ అటెండర్ అన్నారని గుర్తు చేసుకున్న సీఎం

**హైదరాబాద్:**

ఏప్రిల్ 2022లో నోటిఫికేషన్ వస్తే 22 నెలలుగా ఉద్యోగ నియామకాలు చేపట్టలేదని ముఖ్యమంతి రేవంత్‌రెడ్డి అన్నారు. ఒక్కొక్క సమస్యను పరిష్కరించుకుంటూ ఉద్యోగాలు కల్పిస్తున్నామని తెలిపారు. నూతనంగా నియమించబడిన పోలీసు కానిస్టేబుల్స్‌కు నియామక పత్రాలు జారీచేసే కార్యక్రమంలో రేవంత్‌రెడ్డి పాల్గొని మాట్లాడారు. పదేళ్లు ఈ ముఖ్యమంత్రి బాధ్యతల్లోనే ఉండి ప్రజల కోసం ఇరవై నాలుగు గంటలు పని చేస్తానని... మీరు ఆశీర్వదిస్తేనే మరో పదేళ్ళు ఇందిరమ్మ రాజ్యం ఉంటుందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. ఎల్బీ స్టేడియంలో హెూంశాఖ ఏర్పాటు చేసిన కార్యక్రమంలో కొత్తగా ఎంపికైన కానిస్టేబుల్ అభ్యర్థులకు నియామక పత్రాలను ఆయన అందించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ... నిరుద్యోగులు ఎవరూ అధైర్యపడవద్దని... మీ సమస్యలను పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. తెలంగాణ కోసం పోరాడిన యువత ఉద్యోగాలను సాధించడం ఆనందంగా ఉందన్నారు. తాను ముఖ్యమంత్రిగా ప్రమాణం చేసినప్పుడు ఎంతగా సంతోషించానో... ఇప్పుడు అంతే ఆనందం వేస్తోందన్నారు. ఆత్మహత్య చేసుకునే పరిస్థితి నుంచి యువతను గట్టెక్కిస్తామన్నారు. 'టీఎస్‌పీఎస్సీని ప్రక్షాలన చేశాం. ఈ ప్రభుత్వం ప్రజా ప్రభుత్వం.. ప్రజల సమస్యలను పరిష్కరిస్తుంది. రాబోయే రోజుల్లో 2 లక్షల ఉద్యోగాలు కల్పించే బాధ్యత మాది. బీఆర్ఎస్ పాలనలో యువతకు తీవ్ర అన్యాయం జరిగింది. పదేళ్లు అధికారంలో -మిగతా3లో

# చేతకాకుంటే రాజీనామా చేయ్



- కాంగ్రెస్ హయాంలో 94 లక్షల మెట్రిక్ టన్నుల వడ్లు పండితే.. మా హయాంలో మూడు కోట్ల మెట్రిక్ టన్నుల వడ్లు పండినయ్..
- మ్యాజిక్ చేస్తేనో, మంత్రమేస్తేనో పండుతాయా..?
- మూడు కోట్ల మెట్రిక్ టన్నుల పంట ఎందుకు పండింది
- ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయండి అని చెబుతున్నాం

**హైదరాబాద్**

తెలంగాణ రైతులకు నష్టం కలగకుండా ప్రాజెక్టు పునరుద్ధరణ పనులు చేపట్టి సాగునీరు అందించాలని ప్రభుత్వాన్ని కోరుతున్నాం. కానీ ప్రభుత్వం పట్టించుకోవడం లేదు. నీళ్లు ఎత్తిపోసేందుకు అవకాశం ఉన్నా కూడా ఆ చర్యలు చేపట్టడం లేదు. వాళ్లకు చేతకాకపోతే రేవంత్‌ను రాజీనామా చేయమను. నేను ముఖ్యమంత్రిగా ప్రమాణస్వీకారం చేసి చూపిస్తానని హరీశ్‌రావు చెప్పారు. తెలంగాణ భవన్‌లో హరీశ్‌రావు మీడియాతో మాట్లాడుతూ.. కాంగ్రెస్ హయాంలో 94 లక్షల మెట్రిక్ టన్నుల వడ్లు పండితే.. మా హయాంలో మూడు కోట్ల మెట్రిక్ టన్నుల -మిగతా3లో

## కాంగ్రెస్ రాజ్యసభ అభ్యర్థుల ఖరారు


- రేణుకా చౌదరికి జాక్ పాట్
- తెలంగాణ నుంచి రేణుక, అనిల్ కుమార్ యాదవ్‌ల పేర్లు ఖరారు
- కర్ణాటక నుంచి అజయ్ మాకెన్‌కు అవకాశం
- అభ్యర్థులను అధికారికంగా ప్రకటించిన ఏఐసీసీ



**హైదరాబాద్**

తెలంగాణ నుంచి రాజ్యసభ ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థులను కాంగ్రెస్ హైకమాండ్ ఖరారు చేసింది. రాష్ట్రం నుంచి ఇద్దరు అభ్యర్థులను కాంగ్రెస్ బరిలోకి దింపుతోంది. ఫైర్ బ్రాండ్ రేణుకా చౌదరి, ఎం. అనిల్ కుమార్ యాదవ్ లకు రాజ్యసభ సీట్లను కేటాయించింది. ఈ మేరకు ఏఐసీసీ నుంచి అధికారిక ప్రకటన వెలువడింది. మరోవైపు కర్ణాటక నుంచి అజయ్ మాకెన్, సయ్యద్ నజీర్ హుస్సేన్, జీసీ చంద్రశేఖర్ లకు -మిగతా3లో

# అమెరికాలో అరుదైన బుబోనిక్ ప్లేగు కేసు.. ఆ టైంలోనే 5 కోట్ల మందిని పొట్టనబెట్టుకుంది!



అమెరికాలోని ఓరేగాన్ రాష్ట్రంలో అరుదైన వ్యాధి నమోదయ్యింది. అక్కడ ఓ వ్యక్తికి బుబోనిక్ ప్లేగు సోకినట్లు గుర్తించారు. పెంపుడు పిల్లి నుంచి ఆ వ్యాధి వ్యాపించి ఉంటుందని భావిస్తున్నారు. బుబోనిక్ ప్లేగు వల్ల ఒకప్పుడు యూరోప్‌లో భారీ నష్టం జరిగింది. మధ్యయుగంలో యూరోప్‌లో సోకిన ఆ ప్లేగు వల్ల సుమారు మూడవ వంతు జనాభా మృతి చెందింది. ఇప్పుడు మళ్లీ ఓరేగాన్‌లోని డిసెచూట్స్ కౌంటీలో తాజాగా అలాంటి కేసునే గుర్తించారు. అతనికి ట్రీట్మెంట్ ఇస్తున్నామని అధికారులు చెప్పారు. బాధితుడి సమీపంలో ఉన్న వారిని గుర్తించి చికిత్స అందిస్తున్నారు. ఆ వ్యక్తికి చెందిన పెంపుడు పిల్లికి కూడా చికిత్స అందిస్తున్నట్లు డాక్టర్ రిచర్డ్ వాసెట్ తెలిపారు. అయితే ఈ వ్యాధి జంతువు లేదా ఈగకు సోకిన ఎనిమిది రోజుల తర్వాత మానువుల్లో ఈ ప్లేగు లక్షణాలు ప్రారంభమవుతాయని అధికారులు తెలిపారు. దీని లక్షణాలు జ్వరం, వికారం, బలహీనత, చలి, కండరాల నొప్పులు తదితరాలు వస్తాయని అ?న్నారు. ముందుగా రోగ నిర్ధారణ చేయకపోతే గనుక ఈ వ్యాధి రక్తప్రవాహంలోకి వ్యాపించి అక్కడ నుంచి ఊపిరితిత్తులను ప్రభావితం చేసి.. న్యూమోనిక్ ప్లేగుగా మారి పరిస్థితి విషమిస్తుందని చెబుతున్నారు వైద్యులు. ఇక్కడ అదృష్టవశాత్తు ముందుగానే ఈ వ్యాధిని ప్రారంభదశలోనే గుర్తించి చికిత్స అందించగలిగామని అన్నారు. అందువల్ల పెద్ద ప్రమాదం ఏమీ లేదని భరోసా ఇచ్చారు. సదరు వ్యక్తి ఉన్న ఒరెగాన్ ప్రాంతంలో అందుకు సంబంధించిన కేసులు ఏమీ నమోదు కాలేదన్నారు. నిజానికి ఈ ప్రాంతంలో ప్లేగు వ్యాధులు చాలా అరుదని చెబుతున్నారు. చివరిగా 2015లో దీనికి సంబంధించిన కేసు నమోదయ్యింది. ఎలుకలు, పెంపుడు జంతువుల ద్వారా వ్యాపించే ఈ వ్యాధి 14వ శతాబ్దంలో ఐరోపాలో విలయం సృష్టించింది. నాటి సంక్షోభం కాల క్రమంలో 'బ్లాక్ డెత్' అన్న పేరు స్థిరపడింది.

# బీజేపీ రాజ్యసభ అభ్యర్థుల రెండో జాబితా విడుదల


**ఢిల్లీ:** రాజ్యసభ ఎన్నికల కోసం అభ్యర్థుల రెండో జాబితాను బీజేపీ బుధవారం ప్రకటించింది. దేశవ్యాప్తంగా ఆయా రాష్ట్రా?ల్లో బీజేబీ 12 మందితో రాజ్యసభ అభ్యర్థుల జాబితాను రిలీజ్ చేసింది. గుజరాత్ నుంచి నలుగురు, మహారాష్ట్ర నుంచి ముగ్గురు, మధ్యప్రదేశ్‌ను నలుగురు, ఒడిషా నుంచి ఒకరిని అభ్యర్థులుగా ఎంపిక చేసింది బీజేపీ అధిష్టానం. గుజరాత్ నుంచి జేపీ నడ్డా, గోవింద్‌భాయ్ ఢోలాకియా, మయాంక్‌భాయ్ నాయక్, శ్వంత్‌సిన్హ్ జలంసింహ పర్మార్‌లను ఎంపిక చేయగా.. మహారాష్ట్ర నుంచి అశోక్ చవాన్, మేధా కుల్‌కర్ణి, అజిత్ గోప్‌చాడేలతోమ కూడిన జాబితాను బీజేపీ విడుదల చేసింది. అదేవిధంగా మధ్యప్రదేశ్ నుంచి డా. ఎల్. మురుగన్, ఉమేష్‌నాథ్ మహారాజ్, బన్సిలాల్ గుర్‌జార్, మాయా నరోలియాలను ఎంపిక చేశారు. ఒడిశా నుంచి అశ్వీణీ వైష్ణవ్‌కు మరోసారి బీజేపీ అవకాశం కల్పించింది. ఇక..మహారాష్ట్రలో కాంగ్రెస్ పార్టీకి రాజీనామా చేసి మంగళవారం బీజేపీలో చేరిన మాజీ సీఎం అశోక్ చౌహాన్‌ను రాజ్యసభ అభ్యర్థిగా ఎంపిక చేయటం గమనార్హం. గత ఆదివారం రాజ్యసభకు 14 మంది అభ్యర్థులతో బీజేపీ మొదటి విడత జాబితాను విడుదల చేసిన విషయం తెలిసిందే. మొదిటి విడతలో ఉత్తరప్రదేశ్(7), బిహార్(2), చత్తీస్‌ఘఢ్(1), హర్యానా(1), కర్ణాటక(1), ఉత్తరాఖండ్(1), పశ్చిమ బెంగాల్(1) చొప్పున అభ్యర్థులను బీజేపీ జాబితా విడుదల చేసింది. ఇక.. 15 రాష్ట్రాల్లో ఏప్రిల్‌తో 56 రాజ్యసభ స్థానాలు ఖాళీ కానున్నాయి. దీంతో జనవరిలో కేంద్ర ఎన్నికల సంఘం నోటిఫికేషన్ విడుదల చేసిన విషయం తెలిసిందే.

**రాజ్యసభ బరిలో నడ్డా**




రాజ్యసభ ఎన్నికల అభ్యర్థులను ప్రకటించింది బీజేపీ. గుజరాత్ నుంచి బీజేపీ జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డాను బరిలోకి దింపింది. మహారాష్ట్రలో ఊహించిందే జరిగింది. ఇటీవలే కాంగ్రెస్ నుంచి బయటకు వచ్చిన మాజీ సీఎం, సీనియర్ నేత అశోక్ చవాన్‌కి అవకాశమిచ్చింది. జేపీ నడ్డా ప్రస్తుతం హిమాచల్ ప్రదేశ్ రాజ్యసభ ఎంపీగా ఉన్నారు. అయితే....అక్కడ ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం ఉంది. అక్కడ జేపీ నడ్డాని నిలబెడితే గెలిచే అవకాశముండదని భావించిన హైకమాండ్..ఆయనను గుజరాత్ నుంచి బరిలోకి దింపాలని నిర్ణయించుకుంది. అటు అశోక్ చవాన్ కాంగ్రెస్ నుంచి బయటకు వచ్చి బీజేపీలో చేరిన వెంటనే ఆయనకు రాజ్యసభ టికెట్ ప్రకటించింది అధిష్ఠానం. మహారాష్ట్రలో కాంగ్రెస్‌కి షాక్‌ల మీద షాక్‌లు తగిలాయి. అశోక్ చవాన్ కన్నా ముందు బాబా సిద్దిఖీ, మిలింద్ దియోర ఆ పార్టీ నుంచి బయటకు వచ్చేశారు. సిద్దిఖీ అజిత్ పవార్ ఔఅఖలో చేరారు. దియోర ఏక్‌నాథ్ శిందే వర్గమైన శివసేన పార్టీ కండువా కప్పుకున్నారు. ఈ సారి విడుదల చేసిన జాబితాలో గుజరాత్ నుంచి నలుగురు, మహారాష్ట్ర నుంచి ముగ్గురు అభ్యర్థులను ప్రకటించింది బీజేపీ. గుజరాత్‌లో జేపీ నడ్డాతో పాటు గోవింద్ భాయ్ ధోలాకియా, మయంక్‌భాయ్ నాయక్, డాక్టర్ జశ్వంత్‌సిన్హ్ పర్మర్‌కి అకాశమిచ్చింది. అటు మహారాష్ట్రలో అశోక్ చవాన్‌తో పాటు మేధా కులకర్ణి, డాక్టర్ అజిత్ గోప్‌చద్దేలను అభ్యర్థులుగా ప్రకటించింది. కేంద్రమంత్రి అశ్వినీ వైష్ణవ్‌ని ఒడిశా నుంచి బరిలోకి దింపనుంది బీజేపీ. కాంగ్రెస్ రాజ్యసభ ఎన్నికలకు సిద్ధమైంది. ఇప్పటికే నలుగురు అభ్యర్థులను ప్రకటించింది. ఈ జాబితాలో సోనియా గాంధీ కూడా ఉన్నారు. ఆమె తెలంగాణలో లోక్‌సభకు పోటీ చేస్తారన్న వార్తలు వచ్చినా...ఆమె రాజ్యసభకు పోటీ చేస్తున్నట్టు కాంగ్రెస్ ప్రకటించింది. రాజస్థాన్ నుంచి సోనియా బరిలోకి దిగుతున్నారు. ఆమెతో పాటు బిహార్ నుంచి డాక్టర్ అఖిలేష్ ప్రసాద్ సింగ్, హిమాచల్ ప్రదేశ్ నుంచి శ్రీ అభిషేక్ మను సింఘ్వీ, మహారాష్ట్ర నుంచి చంద్రకాంత్ హండోర్‌ని అభ్యర్థులుగా ప్రకటించారు. త్వరలోనే తెలంగాణ నుంచి అభ్యర్థులను ప్రకటించే అవకాశాలున్నాయి. సోనియా గాంధీ ఇప్పటికే రాజస్థాన్ నుంచి నామినేషన్ వేశారు. జైపూర్ నుంచి ఆమె నామినేషన్ వేసినట్టు ప్రకటించారు. ఈ సమయంలో సోనియాతో పాటు రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీ ఉన్నారు. 1998 నుంచి 2022 వరకూ సోనియా గాంధీ కాంగ్రెస్ ప్రెసిడెంట్ బాధ్యతలు చేపట్టారు. ఐదు సార్లు లోక్‌సభ ఎంపీగా గెలిచారు. ఫిబ్రవరి 8వ తేదీనే నామినేషన్ ప్రక్రియ మొదలైంది. ఫిబ్రవరి 15వ తేదీతో నామినేషన్‌ల స్వీకరణ గడువు ముగిసిపోతుంది. నామినేషన్ల ఉపసంహరణకు ఫిబ్రవరి 20 ఆఖరు తేదీ. ఫిబ్రవరి 27వ తేదీన ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకూ ఈ ఓటింగ్ కొనసాగుతుంది.

## రాజ్యసభ ఎన్నికలు: నామినేషన్ వేసిన సోనియా గాంధీ



**ఢిల్లీ:** కాంగ్రెస్ పార్లమెంటరీ పార్టీ చైర్‌పర్సన్, మాజీ అధ్యక్షురాలు సోనియాగాంధీ(77) రాజ్యసభకు నామినేషన్ వేశారు. ఆ సమయంలో ఆమె వెంట కాంగ్రెస్ జాతీయాధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే, తనయుడు రాహుల్ గాంధీ, తనయ ప్రియాంక గాంధీ వాద్రా ఉన్నారు. అదే సమయంలో.. రాజ్యసభ ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థుల జాబితాను పార్టీ విడుదల చేసింది. సోనియా గాంధీ రాజస్థాన్ నుంచి బరిలోకి దిగనున్నారు. ఇక బిహార్ నుంచి అఖిలేశ్ ప్రసాద్ సింగ్, హిమాచల్ ప్రదేశ్ నుంచి అభిషేక్ మను సింఘ్వీ, మహారాష్ట్ర నుంచి చంద్రకాంత్ హండోరె పోటీ చేయనున్నారు. ఈ మేరకు పార్టీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే నిర్ణయం తీసుకొన్నట్లు కార్యదర్శి కేసీ వేణుగోపాల్ ప్రకటన జారీ చేశారు. రాజస్థాన్ నుంచి ఖాళీ అవుతున్న మూడు రాజ్యసభ స్థానాలకు ఈ నెల 27న ఎన్నికలు జరగనున్నాయి. మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ పదవీకాలం ముగుస్తున్న నేపథ్యంలో ఈ స్థానానికి ఎన్నిక జరుగుతోంది. అందులో ఒకటి కాంగ్రెస్‌కు దక్కనుంది. నెహ్రూ కుటుంబం నుంచి రాజ్యసభకు ఎన్నికయ్యే రెండో నేతగా సోనియా నిలవబోతున్నారు. 1964 ఆగస్టు నుంచి 1967 ఫిబ్రవరి వరకూ మాజీ ప్రధాని ఇందిరా గాంధీ రాజ్యసభ సభ్యురాలిగా ఉన్నారు. ప్రస్తుతం సోనియా ఆమె రాయ్ బరేలీ లోక్‌సభ స్థానానికి ఎంపీగా ఉండగా.. వచ్చే ఎన్నికల్లో పోటీ చేయకూడదని నిర్ణయించుకున్నారు. ఇదిలా ఉంటే.. మొత్తం లోక్‌సభకు ఐదుసార్లు సోనియా గాంధీ ఎన్నికయ్యారు. రాబోయే ఎన్నికల్లో రాయ్ బరేలీ నుంచి ఆమె తనయ ప్రియాంక గాంధీ వాద్రా పోటీ చేయబోతున్నారనే ప్రచారం నడుమ.. ఆమె రాజ్యసభకు వెళ్లాలని నిర్ణయించుకోవడం గమనార్హం. వయసురీత్యా.. అలాగే అనారోగ్య కారణాలతోనే ఆమె పార్టీ కార్యకలాపాలకు(ఎన్నికల ప్రచారంతో సహా) దూరంగా ఉంటూ వస్తున్నారు.

# ఢిల్లీ సరిహద్దుల్లో ఉద్రిక్తత



**ఢిల్లీ :** కేంద్ర ప్రభుత్వంపై రైతులు మరోసారి ఉద్యమం ప్రకటించిన సంగతి తెలిసిందే. గతంలో నూతన వ్యవసాయ చట్టాలకు వ్యతిరేకంగా సుదీర్ఘ పోరాటం సాగించిన రైతులు... ఈసారి పంటల కనీస మద్దతు ధరకు చట్టబద్ధత, రైతు రుణ మాఫీ డిమాండ్లతో పోరు బాట పట్టారు. ఇప్పటికే ఆర్నెల్లకు సరిపడా నిత్యావసరాలతో పంజాబ్, హర్యానా రాష్ట్రాలకు చెందిన రైతులు వేలాదిగా ఢిల్లీ సరిహద్దులకు చేరుకున్నారు. పోలీసులు ఏర్పాటు చేసిన బ్యారికేడ్లను కూడా లెక్కచేయ కుండా రైతులు ముందుకు దూసుకువస్తుండడంతో పోలీసులు వారిని నిలువరించేందుకు లాఠీచార్జి చేశారు. టియర్ గ్యాస్ ను ప్రయోగించారు. పెద్ద సంఖ్యలో రైతులు గాయాలపాలైనట్టు తెలుస్తోంది. ఈ నేపథ్యంలో, కేంద్రం అప్రమత్తమైంది. రైతులతో చర్చలకు ముగ్గురు కేంద్ర మంత్రులను ముందుకు పంపింది. కేంద్ర మంత్రులు అర్జున్ ముండా, పియూష్ గోయల్, నిత్యానంద్ రాయ్ రైతు సంఘాల నేతలను కలిసి మాట్లాడనున్నారు. రైతులు ఢిల్లీ సరిహద్దుల్లో మోహరించిన నేపథ్యంలో, కేంద్రం పెద్దలు రాజ్ నాథ్ సింగ్, అర్జున్ ముండా చర్చించారు. అర్జున్ ముండా దీనిపై మాట్లాడుతూ రైతులతో పూర్తి స్థాయిలో చర్చలకు కమిటీ వేస్తామని తెలిపారు.

**రాజకీయ ప్రలోభాలకు లోనుకావొద్దు: రైతు సంఘాలకు కేంద్రం హితవు**

ఢిల్లీ ఛలో పేరిట ఆందోళనలను తీవ్రతరం చేయాలని రైతు సంఘాలు భావిస్తున్న తరుణంలో కేంద్రం స్పందించింది. మరోసారి చర్చలకు రావాలని రైతు సంఘాల్ని ఆహ్వానించింది. తమతో కేంద్రం అవలంభిస్తున్న వైఖరికి నిరసనగా.. ఈ నెల 16వ తేదీన భారత్ బంద్‌కు కిసాన్ మోర్చా పిలుపు ఇచ్చిన సంగతి తెలిసిందే. అయితే.. భారత్ బంద్ ప్రకటించిన కాసేపటికే కేంద్ర వ్యవసాయ శాఖ మంత్రి అర్జున్ ముండా మీడియాతో మాట్లాడారు. "చర్చల ద్వారా రైతు సంఘాలు సమస్యల పరిష్కారానికి ముందుకు రావాలి. అంతేగానీ.. రాజకీయ పార్టీల ప్రలోభాలకు రైతు సంఘాలు గురి కావొద్దు. ప్రభుత్వం రైతుల సంక్షేమానికి కట్టుబడి ఉందని గుర్తించాలి" అని కోరారాయన.
అలాగే.. రైతుల మార్చ్ నేపథ్యంలో దేశ రాజధాని ప్రాంతంలో.. శివారుల్లో భారీగా ట్రాఫిక్ ఝామ్ ఏర్పడుతోంది. ఈ పరిణామంపైనా మంత్రి అర్జున్ ముండా స్పందించారు. ట్రాఫిక్‌కు అంతరాయం కలిగించవద్దని రైతుల్ని కోరారాయన. మరోవైపు చర్చల పిలుపుపై రైతు సంఘాలు స్పందించాల్సి ఉంది. ఇదిలా ఉంటే.. ఢిల్లీ సరిహద్దులో ఉద్రిక్తత పరిస్థితులు కొనసాగుతున్నాయి. నిన్నటి నుంచే పంజాబ్, హర్యానా, యూపీ నుంచి ఢిల్లీ వెళ్లే సరిహద్దులోనే ఉండిపోయారు. మంగళవారం ఉదయం నుంచే ఢిల్లీ వైపు వెళ్లేందుకు రైతులు ప్రయత్నిస్తున్నారు. అయితే ఢిల్లీకి రెండు వంద కిలోమీటర్ల పరిధిలోనే వాళ్లను నిలువరించేందుకు పోలీసులు కట్టుదిట్టమైన భద్రత ఏర్పాటు చేశారు. సరిహద్దులో బారికేడ్లు, ముళ్ల కంచెలు ఏర్పాటు చేసి అడ్డుకునేందుకు యత్నిస్తున్నారు. ఈ క్రమంలో పలు ప్రాంతాల్లో యుద్ధ వాతావరణం కనిపిస్తోంది.

## టన్నెల్‌లో హమాస్ అగ్రనేత!



ఇజ్రాయెల్ సైన్యం గాజాలోని హమాస్ దళాలపై దాడులు కొనసాగిస్తున్న విషయం తెలిసిందే. ఇజ్రాయెల్ డిఫెన్స్ ఫోర్స్ (ఐడీఎఫ్) మంగళవారం ఓ వీడియోను విడుదల చేసింది. అక్టోబర్ 7న హమాస్ దళాలు ఇజ్రాయెల్‌పై మెరుపు దాడిచేసిన చేసినప్పటి నుంచి హమాస్ అగ్రనేత యాహ్యా సిన్వార్ దొరకకుండా ఇజ్రాయెల్ సైన్యానికి తలనొప్పిగా మారాడు. అయితే తాజాగా ఐడీఎఫ్ విడుదల వీడియోలో.. గాజాలోని ఓ టన్నెల్ యాహ్యా సిన్వార్ తన కుటుంబసభ్యులతో కనిపించాడు. ఐడీఎఫ్ విడుదల చేసిన వీడియో ప్రకారం.. దక్షిణ గాజాలోని ఖాన్ యూనిస్ ప్రాంతంలోని ఓ టన్నెల్‌లో యాహ్యా సిన్వార్‌ను, తన భార్య, ముగ్గురు పిల్లలతో పాటు సోదరుడు ఇబ్రహీంతో కనిపించారు. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్‌ను ఉపయోగించి తాము యాహ్యా సిన్వార్‌ను టన్నెల్‌లోని వీడియోలో గుర్తించామని ఐడీఎఫ్ పేర్కొంది. ఐడీఎఫ్ ప్రతినిధి డేనియల్ హగారి మీడియాతో మాట్లాడుతూ.. 'ఒక వీడియోలో హమాస్‌నేను చూసింది ఏమాత్రం పెద్ద విషయం కాదు. మేము.. హమాస్ నేతలు, వారి చెరలో ఉ?న్న ఇజ్రాయెల్? బందీల వద్దకు చేరుకోవటమే చాలా ముఖ్యమైన విషయం. మేము హమాస్ నేతలు, సిన్వార్‌ను పట్టుకునే వరకు ఈ యుద్ధం ఆపము. అతను చనిపోయి ఉన్నా? సజీవంగా ఉ?న్నా? అతన్ని పట్టుకోవటమే మా లక్ష్యం' అని డేనియల్ తెలిపారు. 61 ఏళ్ల యాహ్యా సిన్వార్.. హమాస్ మాజీ ఎజ్జెన్ అల్ కస్సామ్ బ్రిగేడ్స్‌కు కమాండర్‌గా పనిచేశారు. 2017లో పాలస్తీనాలోని హమాస్ గ్రూపు చీఫ్‌గా ఎన్నికయ్యారు. అతను 2011లో విడుదలకు ముందు ఇజ్రాయెల్ జైళ్లలో 23 ఏళ్లు యుద్ధ ఖైదీగా ఉన్నారు. హమాస్ చేత బందీగా ఉన్న ఫ్రెంచ్-ఇజ్రాయెల్ సైనికుడు గిలాడ్ షాలిత్ అనే యుద్ధ ఖైదీ మార్పిడిలో సిన్వార్ విడుదల అయ్యారు.

## జాతీయ అవార్డులను దొంగిలించి ట్విస్ట్ ఇచ్చిన దొంగలు.. తమిళ డైరెక్టర్ మణికందన్‌కు ఊరట

**కొట్టేసిన అవార్డులను ఇంటి గేటు ముందు వదిలి వెళ్లిన దొంగలు**

**'మీ కష్టం మీదే' అంటూ లేఖ ద్వారా క్షమాపణలు కోరిన వైనం**

**ఇటీవల మధురైలోని మణికందన్ నివాసంలో విలువైన వస్తువులతో పాటు జాతీయ అవార్డులు కొట్టేసిన దొంగలు**



ప్రముఖ తమిళ డైరెక్టర్ మణికందన్‌కు చెందిన రెండు జాతీయ అవార్డుల తస్కరణ ఘటనలో దొంగలు పెద్ద ట్విస్ట్ ఇచ్చారు. కొట్టేసిన రెండు జాతీయ అవార్డులను తిరిగి ఇచ్చేశారు. దొంగతనం చేసిన రెండు రోజుల తర్వాత దర్శకుడి ఇంటి గేటు వెలుపల పతకాలను వదిలివెళ్లారు. అవార్డులను ఒక ప్లాస్టిక్ బ్యాగులో ఉంచి గేటు ముందు పెట్టి వెళ్లారు. అంతేకాదు క్షమాపణలు కోరుతూ ఒక లేఖను కూడా వదిలివెళ్లారు. " సార్.. దయచేసి మమ్మల్ని క్షమించండి. మీ కష్టం మీదే" అంటూ తమిళంలో నోట్ రాశారని డెక్కన్ హెరాల్డ్ రిపోర్ట్ పేర్కొంది. కాగా మధురైలో దర్శకుడు మణికందన్ పూర్వీకుల ఇంట్లో ఇటీవల దొంగతనం జరిగింది. మణికందన్‌కు చెందిన రెండు జాతీయ సినిమా అవార్డు పతకాలతో పాటు సుమారు 15 తులాల బంగారం, లక్ష రూపాయల నగదు, ఇతర విలువైన వస్తువులను దోచుకెళ్లారు. అయితే దొంగతనం చేసిన వస్తువుల్లో అవార్డులను తిరిగిచ్చేయడం ఆసక్తికరంగా మారింది. ప్రతిష్టాత్మక అవార్డులను వెనక్కి ఇచ్చేయడంతో మణికందన్ ఊపిరిపీల్చుకున్నారు. కాగా డైరెక్టర్ మణికందన్ చెన్నైలో ఉన్న సమయంలో ఈ దొంగతనం జరిగింది. ఇంట్లో శునకాలు ఉన్నప్పటికీ దొంగతనం జరగడం గమనార్హం. మరుసటి రోజు ఇంట్లోని శునకాలకు ఆహారం వేసేందుకు దర్శకుడి ఫ్రెండ్స్ వెళ్లగా ఈ దొంగతనం వెలుగుచూసింది. కాగా ఘటనకు సంధించిన వివరాలను స్థానిక డిప్యూటీ సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ సి. నల్లు వెల్లడించారు. అవార్డులను తిరిగి వెనక్కి ఇచ్చేసినప్పటికీ ఇతర వస్తువులు రికవరీ కాలేదన్నారు. కేసు నమోదు చేసి దర్యాప్తు జరుపుతున్నామని వివరించారు.

## ఢిల్లీ సీఎం కేజ్రీవాల్‌కు మరోసారి ఈడీ నోటీసులు



**న్యూఢిల్లీ:** ఢిల్లీ ముఖ్యమంత్రి, ఆమ్ ఆద్మీ పార్టీ అధినేత అరవింద్ కేజ్రీవాల్‌కు ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ మరోసారి సమన్లు జారీ చేసింది. ఢిల్లీ లిక్కర్ పాలసీ కేసులో ఫిబ్రవరి 19న తమ ఎదుట విచారణకు హాజరు కావాలని తెలిపింది. కాగా కేజ్రీవాల్‌కు ఈడీ సమన్లు జారీ చేయడం ఇది ఆరోసారి. గతంలో కేజ్రీవాల్‌కు ఈడీ అయిదుసార్లు సమన్లు జారీ చేసింది. ప్రతిసారి ఆయన విచారణకు హాజరు కాలేదు. తాజాగా సోమవారం(ఫిబ్రవరి 19న) విచారణకు హాజరు కావాలని బుధవారం మరోసారి ఈడీ సమన్లు పంపింది. మరి ఈసారైనా కేజ్రీవాల్ ఈడీ విచారణకు హాజరవుతారో లేదో వేచిచూడాలి. ఈడీ నోటీసులను అక్రమమని, చట్టవిరుద్ధమ ఢిల్లీ సీఎం పేర్కొన్నారు. ఈడీ సమన్ల ద్వారా తనను లోక్‌సభ ఎన్నికల ప్రచారంలో పాల్గొనకుండా చేయడమే లక్ష్యంగా కేంద్రం ప్రయత్నిస్తోందని ఆరోపించారు. అయితే ఈడీ పదేపదే నోటీసులు జారీ చేయడం వెనక కేజ్రీవాల్‌ను అరెస్ట్ చేయాలని ప్రయత్నిస్తోందని ఆమ్ ఆద్మీ పార్టీ ఆరోపిస్తుంది. కేజ్రీవాల్‌ను అరెస్ట్ చేయడమే ప్రధాని మోదీ లక్ష్యమని, దీని ద్వారా ఢిల్లీ ప్రభుత్వాన్ని పడగొట్టాలని చూస్తున్నారని విమర్శలు గుప్పించింది. అది ఎప్పటికీ జరగకుండా చూస్తామని తెలిపింది. కాగా గతంలో నవంబర్ 1న తొలిసారి ఢిల్లీ సీఎంకు ఈడీ సమన్లు జారీ చేసింది. తరువాత డిసెంబర్ 21, ఈ ఏడాది జనవరి 3, జనవరి 18, ఫిబ్రవరిన హాజరు కావాలని నోటీసులు ఇవ్వగా.. సీఎం అరవింద్ కేజ్రీవాల్ వాటిని భేఖతారు చేశారు.

# చేతకాకుంటే రాజీనామా చేయ్

-మొదటి పేజి తరువాయి

వడ్లు పండినయ్.. మ్యాజిక్ చేస్తేనో, మంత్రమేస్తేనో పండుతాయా..? మూడు కోట్ల మెట్రిక్ టన్నుల పంట ఎందుకు పండింది. మా ప్రభుత్వానికి మంచి పేరు వచ్చింది కనుక దాని మీద బురద జల్లాలి. ఏదో ఒక రకంగా మాకు చెడ్డ పేరు తెచ్చి, ప్రజల్లో అనుమానాలు కలిగించే విధంగా దుష్ప్రచారానికి వాళ్లు పాల్పడుతున్నారు. కానీ నిజం నిలకడ మీద తెలుస్తది. మేం రిజర్వాయర్లు నింపి పెట్టినం కనుక యాసంగికి నీళ్లు పోతున్నాయి ఇబ్బంది లేదు. వచ్చే యాసంగికి నీళ్లు రాలేదు అనుకో. కేసీఆర్ ఉన్నంగ నీళ్లు వచ్చినయ్.. ఇప్పుడు ఎందుకు వస్తలేవు అని ప్రజలు ఆలోచించరా..? అని హరీశ్‌రావు అడిగారు.

**ఐయామ్ రెడీ టు టేక్ ఇట్..**

ఇప్పటికీ నీళ్లు ఎత్తిపోసే అవకాశం ఉంది. అదే విషయాన్ని ఇంజినీర్లు కూడా చెబుతున్నారు. వాళ్లకు చేతకాకపోతే మాకు ప్రభుత్వాన్ని అప్పజెప్పమనండి. మేం చేసి చూపిస్తాం. రేవంత్ రెడ్డిని రాజీనామా చేయమను. నేను ఎక్కి చేపిస్తా. రేవంత్‌ను దిగమను. నేను ముఖ్యమంత్రిగా ప్రమాణస్వీకారం చేసి చూపిస్తా. నాకు మద్దతు ఇస్తా అంటే ఐయామ్ రెడీ టు టేక్ ఇట్. ఆయనకు చేతకాదు.. హరీశ్‌రావు నీవు చేయ్ అంటే చేసి చూపిస్తా. రైతులకు నష్టం కలగకుండా పునరుద్ధరణ చర్యలు చేపట్టమని కోరుతున్నాం అని హరీశ్‌రావు పేర్కొన్నారు.

**రేవంత్ అలా మాట్లాడొచ్చా..?**

ఎవరు ఎన్నేండ్లు ముఖ్యమంత్రి ఉండాలనేది ప్రజలు నిర్ణయిస్తారు. ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయండి అని చెబుతున్నాం. మీరు బాగా చేస్తే ఆదరిస్తారు.. లేదంటే బండకేసి కొడుతారు. రేవంత్ పీసీసీ అధ్యక్షుడి హోదాలో ఉండి కేసీఆర్‌ను కాల్చేయాలి, ఉరితీయాలని మాట్లాడిండు. ఆయన అలా మాట్లాడొచ్చా..? అని హరీశ్‌రావు అడిగారు.

**ఓ రెండు, మూడు ఎంపీ సీట్ల కోసం..**

కాంగ్రెస్ పార్టీ బురద రాజకీయం చేస్తోంది : హరీశ్‌రావు

హైదరాబాద్ : ఇవాళ కాంగ్రెస్ పార్టీ ఓ రెండు, మూడు ఎంపీ సీట్ల కోసం వరద, బురద రాజకీయాలకు పాల్పడుతోంది అని




మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు ధ్వజమెత్తారు. కాళేశ్వరం ప్రాజెక్టులో భాగమైన మేడిగడ్డ బ్యారేజీపై దుష్ప్రచారం చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వంపై హరీశ్‌రావు నిప్పులు చెరిగారు. తెలంగాణ భవన్‌లో హరీశ్‌రావు మీడియాతో మాట్లాడారు. నిజానికి కాళేశ్వరం అంటే 3 బ్యారేజీలు, 15 రిజర్వాయర్లు, 19 సబ్ స్టేషన్లు, 21 పంపు హౌజ్‌లు, 203 కి.మీ. టన్నెల్స్, 1531 కి.మీ. గ్రావిటీ కెనాల్స్, 98 కి.మీ. ప్రెజర్ మెయిన్స్, 141 టీఎంసీల సామర్థ్యం కలిగిన రిజర్వాయర్లు.. వీటన్నింటి సమూహమే కాళేశ్వరం. మీరు మేడిగడ్డకు ఎమ్మెల్యేలను తీసుకుపోయినప్పుడు మల్లన్నసాగర్, కొండపోచమ్మ సాగర్‌ను చూయిస్తే బాగుండేది. కోడిగుడ్డు మీద ఈకలను పీకిన చందంగా, బురద రాజకీయాలకు సీఎం రేవంత్ రెడ్డి, కాంగ్రెస్ ప్రభుత్వం ప్రయత్నిస్తోంది అని హరీశ్‌రావు మండిపడ్డారు.

కాళేశ్వరం ప్రాజెక్టు తెలంగాణకు వరప్రదాయిని..

కాళేశ్వరం ప్రాజెక్టు తెలంగాణకు వరప్రదాయిని.. రేపటి తెలంగాణ ప్రజలకు కాళేశ్వరం ప్రాజెక్టు జీవధార అని హరీశ్‌రావు పేర్కొన్నారు. ఇవాళ భూముల్లో పెరిగిన ఊటలు, ఉబికివస్తున్న బోరు బావులు కాళేశ్వరం ప్రాజెక్టు ఫలితాలు. కూడవెల్లి, హల్దీవాగు, రంగనాయక సాగర్, కొండపోచమ్మ సాగర్ కింద పచ్చని పంటలు కనబడుతున్నాయంటే అది కాళేశ్వరం ఫలితమే అని చెప్పారు.

**గతంలో పిల్లర్లు, బ్యారేజీలు కొట్టుకుపోలేదా..?**

మేడిగడ్డ బ్యారేజీలో పిల్లర్లు కుంగిపోయినంత మాత్రాన దాని భూతద్దంలో పెట్టి చూపిస్తున్నారు. మొత్తం ప్రాజెక్టను డ్యామేజ్ చేయాలని దుష్ట పన్నాగానికి రాష్ట్ర ప్రభుత్వం పాల్పడుతోంది. తీవ్రంగా ఖండిస్తున్నాం ఆ సంఘటనను అని తాము అసెంబ్లీలో ఇప్పటికే చెప్పాం. ఏ విచారణకైనా సిద్ధమని మేం అసెంబ్లీలో చెప్పాం. దోషులను కఠినంగా శిక్షించాలని చెప్పాం. కానీ పునరుద్ధరణ చర్యలు వెంటనే చేపట్టాలని కోరాం. కానీ ప్రభుత్వం పునరుద్ధరణ మీద దృష్టి పెట్టకుండా దుష్ట రాజకీయాలకు పాల్పడుతోంది. గత చరిత్రలో ఇలాంటి ఘటనలు జరగలేదన్నట్టు చేస్తున్నారు. మన ఉమ్మడి రాష్ట్రంలో 1958లో కడెం ప్రాజెక్టు కట్టగానే గేట్లతో సహా కొట్టుకుపోయింది. తిరిగి పునరుద్ధరించారు. తిరిగి 1995లో కట్ట మొత్తం కొట్టుకుపోయింది. 1981, 1999లో సింగూరు డ్యాం పాక్షికంగా కొట్టుకుపోయింది. 2010లో ఎల్లంపల్లి బ్యారేజీ స్పిల్ వే కొట్టుకుపోయింది. 2004లో సాత్నాల ప్రాజెక్టు హెడ్ రెగ్యులేటర్ కొట్టుకుపోయింది. పులిచింతల ప్రాజెక్టు గేట్లు ఇవాళ్టికి కొట్టుకుపోయాయి. కాంగ్రెస్ హయాంలో పంజాగుట్టలో ఫ్లై ఓవర్ కడుతుంటే కూలిపోయింది. ఎంతో మంది ప్రాణాలు కోల్పోయారు. పోలవరంలో డయాఫ్రేమ్, గైడ్ వాల్స్ కొట్టుకుపోయాయి. కాంగ్రెస్ ప్రభుత్వంలో రాయలసీమలో అన్నమయ్య ప్రాజెక్టు కొట్టుకుపోయింది. ఏదన్న మేజర్ ప్రాజెక్టు నిర్మించినప్పుడు ఇలాంటి ఘటనలు జరిగితే చర్యలు తీసుకుంటారు. రైతాంగానికి నష్టం జరగకుండా పునరుద్ధరణ చర్యలు తీసుకుంటారు. కానీ ఈ ప్రభుత్వం కాళేశ్వరం మీద దుష్ప్రచారం చేస్తోంది అని హరీశ్‌రావు మండిపడ్డారు.

# అధికారంలో పదేళ్లు ఉంటా

-మొదటి పేజి తరువాయి

ఉంటూ.. ప్రజలు ఆమోదిస్తే మరో 10 ఏళ్లుగా అధికారంలో ఉంటాం. అసెంబ్లీలో చర్చకు రమ్మంటే కేసీఆర్ రారు. కానీ.. నల్గొండలో సభకు మాత్రం కేసీఆర్ వెళ్లారు. .. అసెంబ్లీ రానివారికి అధికారం ఎందుకు? ఇంటికే నియామక పత్రాలు పంపొచ్చు కదా అని హరీశ్‌రావు అంటున్నారు. కేసీఆర్.. తన బంధువులకు అనే పదవులు కట్టబెట్టారు' అని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. ఈ కార్యక్రమంలో మంత్రులు జూపల్లి కృష్ణారావు, తుమ్మల నాగేశ్వరరావు, పొన్నం ప్రభాకర్, ప్రభుత్వ సలహాదారులు వేం నరేందర్ రెడ్డి, హర్కర వేణుగోపాల్, ఎమ్మెల్యేలు, అధికారులు పాల్గొన్నారు.

తెలంగాణ వచ్చాక బాధలు తీరుతాయని నిరుద్యోగులు ఆశించారని... కానీ ఉద్యోగాలను భర్తీ చేయాలని గత ప్రభుత్వానికి పదేళ్ల పాటు ఆలోచన రాలేదని ఆరోపించారు. ఇప్పుడు తాము వచ్చాక అధికారులతో చర్చించి ఉద్యోగాల భర్తీకి ఆటంకాలు తొలగించినట్లు తెలిపారు. నియామక పత్రాలను ఇంటికి పంపించవచ్చు కదా? అని హరీశ్ రావు ప్రశ్నిస్తున్నారని... కానీ ఉద్యోగాలు పొందిన వారి కళ్లలో ఆనందం చూస్తేనే తనకు నిద్రపడుతుందని అందుకే ఇక్కడ ఇస్తున్నట్లు తెలిపారు. మీరంతా మాకు తమ్ముళ్లు... కాబట్టి మీ ఆనందాన్ని మేం పంచుకుంటామన్నారు. కేసీఆర్ తన కుటుంబ సభ్యులకు పదవులు, ఉద్యోగాలు ఇస్తే మేం మాత్రం అందరికీ ఇస్తామన్నారు. కేసీఆర్ శాసన సభకు రమ్మంటే రాలేదని... కానీ నల్గొండ వెళ్లి బీరాలు పలికారని విమర్శించారు. పాలిచ్చే బర్రెను ఇంటికి పంపించి దున్నపోతును తెచ్చుకున్నారని కేసీఆర్ తమను ఉద్దేశించి అంటున్నారని... కానీ అసెంబ్లీలో ఓ అటెండర్ మరో రకంగా చెప్పారని రేవంత్ రెడ్డి అన్నారు. కంచర గాడిదను ఇంటికి పంపించి రేసు గుర్రాన్ని తెచ్చుకున్నామని సదరు అటెండర్ అన్నారని తెలిపారు. యువత కష్టపడి రాష్ట్రాన్ని సాధించుకున్నది... మీ కోసం పని చేయడానికి, మీ సమస్యలు తీర్చడానికి ఈ ప్రభుత్వం సిద్ధంగా ఉందన్నారు. పదేళ్లు ఇదే బాధ్యతల్లో ఉండి ఇరవై నాలుగు గంటలు మీకోసం పని చేస్తామని హామీ ఇచ్చారు. మీరు ఆశీర్వదిస్తే పదేళ్లు ఇందిరమ్మ రాజ్యం ఉంటుందన్నారు.

**కంచెర గాడిదలకు అధికారం ఇక కలే..**

హైదరాబాద్: గత కేసీఆర్ ప్రభుత్వం నిరుద్యోగుల సమస్యలను పరిష్కరించలేదని ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి అన్నారు. బుధవారం నాడు ఎల్బీ స్టేడియంలో పోలీస్ కానిస్టేబుళ్లకు నియామక పత్రాలు అందించారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్ మాట్లాడుతూ.. నిరుద్యోగులను ఆత్మహత్య చేసుకునే పరిస్థితి నుంచి బయట పడేయాలనే తమ ప్రయత్నమని చెప్పారు. తమ కుటుంబం 4 కోట్ల తెలంగాణ ప్రజలు అని.. అందుకే కాంగ్రెస్ ప్రభుత్వం



ఏర్పడిన వెంటనే నిరుద్యోగుల సమస్యలు పరిష్కరించే బాధ్యత తీసుకున్నామని తెలిపారు. న్యాయపరమైన చిక్కులు తొలగించి నియామక పత్రాలు అందిస్తున్నామని చెప్పారు. 13,444 మంది ఉద్యోగులకు ఈరోజు నియామక పత్రాలు అందిస్తున్నామన్నారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం వేసిన చిక్కుముడులను ఒక్కొక్కటిగా తొలగించుకుంటూ ముందుకు వెళ్తున్నామని వివరించారు. నర్సింగ్ ఆఫీసర్స్, సింగరేణి ఉద్యోగాల్లో చిక్కుముడులు విప్పి నియామకాలు పూర్తి చేశామని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు.

**చచ్చిన పామును ఎవరైనా చంపుతారా..?**

"ఈ వేదికగా చెబుతున్నా.. మీ రేవంతన్నగా నిరుద్యోగ యువకులకు నేను అండగా ఉంటా.. ఈ ప్రభుత్వం మీది.. ఇది పేదల ప్రభుత్వం.. ప్రజా ప్రభుత్వం. నేను మాట ఇచ్చినట్టుగానే 15 రోజుల్లో కానిస్టేబుళ్లకు నియామకపత్రాలు అందిస్తా. కేసీఆర్ తన బంధువులకు, కుటుంబ సభ్యులకు పదవులు లేకపోతే వంద రోజులు కూడా ఆగలేకపోయారు. కానీ కళ్లు కాయలు కాసేలా ఎదురుచూస్తున్న నిరుద్యోగుల గురించి ఆలోచించలేదు. తెలంగాణ సమాజం నిన్ను బహిష్కరించిందని ఇప్పటికైనా మీకు అర్థం కాలేదా కేసీఆర్.. ప్రజలు బండకేసి కొట్టారని ఇప్పటికైనా తెలుసుకోండి.. నిన్న నల్లగొండ వెళ్లి కేసీఆర్ బీరాలు పలుకుతుండు...పాలిచ్చే బర్రెను కాదని ప్రజలు దున్నపోతును తెచ్చుకున్నారని అంటుండు.. ప్రజలు కంచెర గాడిదను ఇంటికి పంపి రేసుగుర్రాన్ని తెచ్చుకున్నారు.. ఏ రేసుకు వెళ్లినా గుర్రాలదే గెలుపు... కంచెర గాడిదలకు అధికారం ఇక కలగానే మిగులుతుంది. నన్ను చంపుతారా అని బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ అంటుండు... చచ్చిన పామును ఎవరైనా చంపుతారా. కేసీఆర్ నీ పని అయిపోయింది.. ఖేల్ ఖతం దుఖాన్ బంద్.. ఏ తప్పు లేకుండా.. ఎవరికి నష్టం జరగకుండా 2లక్షల ఉద్యోగాలు భర్తీ చేస్తాం.. పదేళ్లు నియామకాలు లేకపోవడంతో నిరుద్యోగులు నష్టపోతారని వయస్సును 44 నుంచి 46 ఏళ్లకు పెంచాం. మీ ఆశీర్వాదం ఉంటే పదేళ్లు కాదు 20ఏళ్లు ప్రజా ప్రభుత్వం ఉంటుంది.. కేసీఆర్‌కు సూటిగా సవాల్ విసురుతున్నా.. పదేళ్లు వెంట్రుక కూడా పీకలేవ్.. గత పదేళ్లలో కేసీఆర్ తెలంగాణ ప్రయోజనాలను తాకట్టు పెట్టి మనకు రావాల్సిన నీటిని రాకుండా చేశారు. కేసీఆర్ సంతకం తెలంగాణ రైతులకు గుదిబండగా మారింది. ఒక్క సంతకంతో కేసీఆర్ తెలంగాణకు మరణశాసనం రాశారు. అది మేడిగడ్డ కాదు.. మేడిపండు.. పొట్ట విప్పితే పురుగులు బయటపడతాయనే నల్లగొండలో సభ పెట్టారు. తెలంగాణను కబలించడానికి గంజాయి, డ్రగ్స్ ముఠాలు తిరుగుతున్నాయి.. గంజాయి ముఠాను కూకటివేళ్లతో పెకిలించాల్సిన బాధ్యత మీపై ఉంది. తెలంగాణ యువతను నిర్వీర్యం చేసే గంజాయి, డ్రగ్స్ ముఠాలు రాష్ట్రంలో ఉండకూడదు" అని సీఎం రేవంత్‌రెడ్డి హెచ్చరించారు.

**టెలికాం రంగంలో రాజీవ్ గాంధీ విప్లవాత్మక మార్పు తెచ్చారు**

టెలికాం రంగంలో మహా నేత రాజీవ్ గాంధీ విప్లవాత్మక మార్పు తెచ్చారని ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి అన్నారు. తెలంగాణ సచివాలయం ఎదురుగా స్వర్గీయ రాజీవ్ గాంధీ విగ్రహం ఏర్పాటుకు శంకుస్థాపన కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాల్గొని ప్రసంగించారు. ఒక పక్క అంబేద్కర్, మరోపక్క ఇందిరాగాంధీ, పీవీ నరసింహారావు, జైపాల్ రెడ్డి విగ్రహాలు ట్యాంక్ బండ్ పరిసరాల్లో ఉన్నాయని తెలిపారు. కానీ ఇక్కడ రాజీవ్ గాంధీ విగ్రహం లేని లోటు స్పష్టంగా కనిపించిందన్నారు. దేశ సమగ్రత కోసం ప్రాణాలు అర్పించిన మహనీయుడు రాజీవ్ గాంధీ అని కొనియాడారు. ఆయన విగ్రహం కేవలం జయంతి, వర్ధంతులకు దండలు వేసి దండాలు పెట్టడానికే కాదన్నారు. మహానుభావుల విగ్రహాలు చూసినపుడు వారి స్ఫూర్తితో ముందుకెళ్లాలన్న భావన మనకు కలగాలని అన్నారు. ఇది చరిత్రలో నిలిచిపోయే సందర్భమని తెలిపారు. సచివాలయం ఎదురుగా రాజీవ్ గాంధీ విగ్రహం ఉన్నన్ని రోజులు ఈ సందర్భం గుర్తుంటుందని వివరించారు. అందరికీ ఆదర్శంగా ఉండే రాజీవ్ గాంధీ విగ్రహాన్ని ఇక్కడ ఏర్పాటు చేసుకోబోతున్నామని తెలిపారు. విగ్రహావిష్కరణకు ఏఐసీసీ అగ్రనేత సోనియాగాంధీని ఆహ్వానిస్తామని సీఎం రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు.

# బీజేపీఎల్పీ నేతగా ఏలేటి మహేశ్వర్ రెడ్డి

-మొదటి పేజి తరువాయి

దీంతో ఆ జిల్లాకు చెందిన మహేశ్వర్ రెడ్డికే బీజేఎల్పీ నేతగా ఎక్కువ అవకాశాలున్నాయని గతంలో వార్తలు వచ్చాయి. మహేశ్వర్ రెడ్డి 2009లో ప్రజారాజ్యం తరపున పోటీ చేసి మొదటిసారి ఎమ్మెల్యే అయ్యారు. 2023 అసెంబ్లీ ఎన్నికలకు కొన్ని నెలల ముందు ఆయన కాంగ్రెస్ పార్టీని వీడి బీజేపీలో చేరారు.

కాగా.. ఏలేటి మహేశ్వర రెడ్డి నిర్మల్ నుంచి ఎమ్మెల్యేగా గెలిచారు. 2009లో ఆయన ప్రజారాజ్యం పార్టీలో ఎమ్మెల్యేగా పనిచేశారు. అయితే అసెంబ్లీ బీఏసీ సమావేశానికి 8 మంది బీజేపీ ఎమ్మెల్యేల్లో ఒకరిని పిలవాలని ఆ పార్టీ శాసనసభ్యులు స్పీకర్‌ను కోరారు. ఈ క్రమంలో ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వరరెడ్డిని పిలవాలని బీజేపీ ఎమ్మెల్యేలంతా సంతకాలు చేసిన లేఖను స్పీకర్‌కు అందించిన విషయం తెలిసిందే. దీంతో బీజేపీ నుంచి ఏలేటి మహేశ్వరరెడ్డి బీఏసీ సమావేశానికి హాజరయ్యారు. దీనిని బట్టి బీజేపీ శాసనసభా పక్షనేతగా ఏలేటి మహేశ్వరరెడ్డి పేరును బీజేపీ హై కమాండ్ ఖరారు చేసింది.



## రికార్డు స్థాయిలో వీసీలకు దరఖాస్తులు

తెలంగాణ రాష్ట్రంలోని యూనివర్సిటీల వైస్ చాన్సలర్ల పదవీకాలం ముగియనుండటంతో కొత్త వీసీ నియామకం ప్రక్రియ జోరుగా కొనసాగుతుంది. తెలంగాణలోని యూనివర్సిటీల్లో వైస్ చాన్సలర్ల నియామకానికి నోటిఫికేషన్ జారీచేసింది. పది యూనివర్సిటీలకు సంబంధించి వీసీ పోస్టుల కోసం హైయర్ ఎడ్యూకేషన్ కౌన్సిల్ దరఖాస్తులు స్వీకరించింది. దీంతో పెద్ద ఎత్తున దరఖాస్తులు వెల్లువెత్తాయి. ఉస్మానియా యూనివర్సిటీ, పొట్టి శ్రీరాములు తెలుగు యూనివర్సిటీ, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ, జేఎన్టీయూ, కాకతీయ యూనివర్సిటీ, మహాత్మా గాంధీ యూనివర్సిటీ వీసీల పోస్టులకు దరఖాస్తులు ఆహ్వానించింది ఉన్నత విద్యా మండలి. అలాగే, శాతవాహన యూనివర్సిటీ, తెలంగాణ యూనివర్సిటీ, పాలమూరు యూనివర్సిటీ, జవహర్ లాల్ నెహ్రూ ఆర్కిటెక్చర్ అండ్ ఫైన్ ఆర్ట్స్ యూనివర్సిటీల వీసీల పోస్టులకు దరఖాస్తులు స్వీకరించింది. ఫిబ్రవరి 12వ తేదీ సాయంత్రం 5 గంటలలోపు వీసీ పోస్ట్ కోసం అర్హులైనవారు దరఖాస్తు చేసుకోవాలని ఉన్నత విద్యామండలి సూచించింది. అప్లికేషన్ తో పాటు అవసరమైన అన్ని పత్రాలను జత చేసి రిజిస్టర్ పోస్టు చేయాలని పేర్కొంది. జనవర 28 నుంచి ఫిబ్రవరి 12 వరకు అప్లికేషన్లు తీసుకోగా పది విశ్వవిద్యాలయాలకు గానూ 1,382 దరఖాస్తులు వచ్చాయి. ఈ దరఖాస్తుల్లో కొంతమంది ఒక్క యునివర్సిటీ వీసీ కాకుండా , ఏదో ఒక యూనివర్సిటీకి రాకపోతుందా అని, రెండు అంతకుమించి వర్సిటీ వీసీ పోస్టుల కోసం కూడా దరఖాస్తు చేసుకున్నారు. అత్యధికంగా అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటికి 208 అప్లికేషన్లు రాగా, కనిష్టంగా జేఎన్ఏఎఫ్ఏయూకు 51 దరఖాస్తులు వచ్చాయి. వీసీ దరఖాస్తుల స్వీకరణ ముగియడంతో వాటి స్క్రూటిని ప్రక్రియను ఉన్నత విద్యా మండలి ప్రారంభించింది. వీటిని వడపోసి ప్రభుత్వానికి నివేదించనుంది. దీనికి అనుగుణంగా వైస్ చాన్సలర్ సెర్చ్ కమిటీ ఏర్పాటు ప్రక్రియను కూడా ప్రారంభించారు. విశ్వవిద్యాలయాల్లో ఎగ్జిక్యూటివ్ కమిటీల సమావేశాలు జరిపి, నామినీల నియామకం పూర్తి చేస్తారు. %ఖ+జ% నామినిల కోసం విద్యాశాఖ ముఖ్య కార్యదర్శి బుర్రా వెంకటేశం లేఖ రాశారు. యూనివర్సిటీ గ్రాంట్స్ కమిషన్ నుంచి నామినిల జాబితా రాగానే ముగ్గురు సభ్యులతో యునివర్సిటీకి ఒక సెర్చ్ కమిటీ నియమిస్తారు. ఆ తర్వాత వీసీ పోస్టుల కోసం వచ్చి దరఖాస్తుల్లో అభ్యర్థుల ఎంపిక ప్రక్రియ స్టార్ట్ అవుతుంది. వైస్ చాన్సలర్లను నియామకాన్ని వేగవంతంగా పూర్తి చేసి విశ్వవిద్యాలయాల్లోని సమస్యలకు చెక్ పెట్టాలని సర్కార్ భావిస్తోంది.

## కాంగ్రెస్ రాజ్యసభ అభ్యర్థుల ఖరారు..

-మొదటి పేజి తరువాయి



అవకాశం కల్పించింది. మధ్యప్రదేశ్ నుంచి అశోక్ సింగ్ పేరును ఖరారు. వీరి అభ్యర్థిత్వాలకు కాంగ్రెస్ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే ఆమోదం తెలిపారని ఏఐసీసీ తెలిపింది. మరోవైపు రేణుకా చౌదరి రాజ్యసభకు వెళ్తుండటంతో... ఖమ్మం లోక్ సభ స్థానం నుంచి పోటీ చేసే అవకాశం ఎవరికి దక్కుతుందనే విషయంపై ఆసక్తి నెలకొంది. అయితే తెలంగాణ నుంచి రెండు స్థానాలను కూడా రాష్ట్రానికి చెందిన నేతలకు అవకాశం ఇవ్వాలని కేంద్ర కాంగ్రెస్ హై కమాండ్ నిర్ణయం తీసుకుంది. రాజ్యసభ సభ్యుల విషయంలో అనూహ్యంగా అనిల్ కుమార్ యాదవ్ పేరు తెరపైకి వచ్చింది. యువతను ఆకట్టుకునే విషయంలో అనిల్‌కు కాంగ్రెస్ అధిష్ఠానం అవకాశం కల్పించినట్లు తెలుస్తోంది.

**కాంగ్రెస్ అధిష్ఠానానికి కృతజ్ఞతలు తెలిసిన అనిల్ కుమార్ యాదవ్**

తెలంగాణ కాంగ్రెస్ రాజ్యసభ సభ్యుడిగా తనను ప్రకటించడంతో.. ఆ పార్టీ అధిష్ఠానానికి అనిల్ కుమార్ యాదవ్ కృతజ్ఞతలు తెలిపారు. తన లాంటి యువకుడికి అధిష్ఠానం రాజ్యసభ అవకాశం ఇవ్వడం అనందంగా ఉందన్నారు. కష్టపడే వారికి కాంగ్రెస్‌లో పదవులు దక్కుతాయనడానికి ఇదే ఉదాహరణ అని చెప్పారు. తనకు పదవి ఇవ్వడం యూత్ కాంగ్రెస్ కార్యకర్తల కృషి అని తెలిపారు.వెంకట్‌కి ఎమ్మెల్సీ, తనకు రాజ్యసభ ఇవ్వడంతో కాంగ్రెస్ యువకులకు ఇస్తున్న ప్రాధాన్యత అర్థం చేసుకోవచ్చని అన్నారు. రాజ్యసభ అవకాశం ఇస్తారని తన జీవితంలో ఊహించలేదని చెప్పారు. కొత్త రక్తాన్ని రాజకీయాల్లోకి తేవడమే ఏఐసీసీ అగ్రనేత రాహుల్ గాంధీ లక్ష్యమని అనిల్ కుమార్ యాదవ్ తెలిపారు.

## నువ్వు ఓడిపోవాలని నీ భార్యే కోరుకుంది

**పొన్నం ప్రభాకర్ పై పాడి కౌశిక్ రెడ్డి ఫైర్**

**2018లో కరీంనగర్ నుంచి అసెంబ్లీకి పొన్నం పోటీ చేసినప్పుడు ఓడిపోవాలని ఆయన భార్య ఆత్మహత్యాయత్నం చేసిందా? లేదా? అని ప్రశ్నించిన కౌశిక్ రెడ్డి**

**అసెంబ్లీ ఎన్నికల్లో నా భార్యాబిడ్డలు నా గెలుపు కోసం పని చేశారన్న హుజూరాబాద్ ఎమ్మెల్యే**

**పొన్నంకు దమ్ముంటే సొంత నియోజకవర్గంలో పోటీ చేసి గెలవాలని సవాల్**

**గతంలో పొన్నంకు డిపాజిట్ కూడా దక్కలేదని విమర్శ**



2018లో నీ భార్య నువ్వు ఓడిపోవాలని కోరుకుంటే... 2023లో నా భార్య, బిడ్డా నా గెలుపును కోరుకున్నారని హుజూరాబాద్ ఎమ్మెల్యే, బీఆర్ఎస్ నేత పాడి కౌశిక్ రెడ్డి... మంత్రి పొన్నం ప్రభాకర్ ని ఉద్దేశించి అన్నారు. నీ చరిత్ర.. నా చరిత్ర రెండు నిమిషాల్లో చెబుతానంటూ తీవ్ర వ్యాఖ్యలు చేశారు. బీఆర్ఎస్ భవన్‌లో ఆయన విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పాడి కౌశిక్ రెడ్డి మాట్లాడుతూ... కేసీఆర్ మీద, మాజీ మంత్రి కడియం శ్రీహరి మీద సీఎం రేవంత్ రెడ్డి అభ్యంతరకర పదజాలం వాడారని ఆరోపించారు. కాంగ్రెస్ సభ్యులు మాట్లాడిన తర్వాత అసెంబ్లీలో తమకు అవకాశమివ్వలేదన్నారు. మీడియా పాయింట్ వద్ద కూడా తమను అడ్డుకున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. 'నేను నా బిడ్డ, భార్య ప్రచారం చేస్తే గెలిచానని మంత్రి పొన్నం ప్రభాకర్ అంటున్నారు. అవును... నేను గెలవాలని నా భార్యాబిడ్డలు కచ్చితంగా ప్రచారం చేశారు. కానీ నా చరిత్ర పొన్నం ప్రభాకర్ వంటిది కాదు. 2018లో కరీంనగర్ నుంచి అసెంబ్లీ అభ్యర్థిగా పొన్నం ప్రభాకర్ పోటీ చేసినప్పుడు... ఆయన ఓడిపోవాలని ఆయన భార్య ఇంటి వద్ద ఆత్మహత్యాయత్నం చేసింది నిజమా? కాదా?' అని ఆయన ప్రశ్నించారు. నా వైపు వేలు చూపించే ముందు నీ వైపు నాలుగు వేళ్లు చూపిస్తాయని గుర్తుంచుకోవాలని సూచించారు. పొన్నం ప్రభాకర్ పదేపదే తన గురించి మాట్లాడుతున్నారని... నీలా నక్కలా కొట్లాడి తాను గెలవలేదన్నారు. కేసీఆర్ నాయకత్వంలో సింహంలా గర్జించి హుజూరాబాద్‌లో బీఆర్ఎస్ జెండాను ఎగురవేశానన్నారు. ఈటల రాజేందర్‌ను ఓడించింది ఎవరు? అంటే కౌశిక్ రెడ్డి అనేలా చేశానన్నారు. కానీ నీలా నక్కలా... హుస్నాబాద్‌లో ప్రవీణ్ రెడ్డి పోటీ చేసేందుకు సిద్ధమైన తర్వాత ఆయన సీటును లాక్కొని పోటీ చేసి గెలిచావని పొన్నంపై మండిపడ్డారు. పొన్నంకు దమ్ముంటే తన సొంతూరు కరీంనగర్‌లో నిలబడి గెలవాల్సింది అన్నారు. సొంత నియోజకవర్గంలో గెలవవు కాబట్టి పక్క నియోజకవర్గానికి వచ్చాడని పొన్నంపై విమర్శించారు. 2018 అసెంబ్లీ ఎన్నికల్లో పొన్నం కరీంనగర్ నుంచి పోటీ చేస్తే 39వేల ఓట్లు వస్తే, తాను కాంగ్రెస్ నుంచి హుజూరాబాద్ నుంచి పోటీ చేస్తే 62వేల ఓట్లు వచ్చాయని గుర్తు చేశారు. ఆ తర్వాత 2019 కరీంనగర్ లోక్ సభ ఎన్నికల్లో డిపాజిట్ కోల్పోయావని... నీ సొంత నియోజకవర్గంలో 19వేల ఓట్లు మాత్రమే వచ్చాయన్నారు. నీ ఇల్లు ఉండే నీ సొంత వార్డులో నీకు కేవలం 23 ఓట్లు మాత్రమే పడ్డాయని గుర్తుంచుకోవాలన్నారు. కానీ తన వార్డులో తనకు 1500 ఓట్ల మెజార్టీ వచ్చిందన్నారు. ఇది నీ చరిత్ర.. నా చరిత్ర అన్నారు. 2018లో కరీంనగర్ ప్రజలు, నీ భార్య నువ్వు ఓడిపోవాలని కోరుకున్నారని పొన్నంను ఉద్దేశించి అన్నారు. కానీ తన నియోజకవర్గంలో తన భార్య, హుజూరాబాద్ ప్రజలు తన గెలుపును కోరుకున్నారన్నారు.

## సంపాదకీయం

# విచారణ ఖైదీలూ దేశ పౌరులే

ఇంకా నేరం రుజువు కాకుండా, న్యాయమూర్తి శిక్ష వేయకుండా జైలులో విచారణ ఖైదీలుగా ఉన్నవారికి మన చట్టాలు ఓటు హక్కు వినియోగించే అవకాశం ఈయడం లేదు. 2019 లోక్‌సభ ఎన్నికలలో దాదాపు 90 కోట్ల మంది భారతీయ పౌరులు ఓటు వేయడానికి సిద్ధంగా ఉన్నప్పుడు, వారిలో సుమారు ఐదు లక్షల మందికి ఓటు వేసే అవకాశం లభించలేదు. కారణం వారు జైళ్లలో బందీలుగా ఉన్నారు. ప్రజాప్రాతినిధ్య చట్టం, 1951లోని సెక్షన్ 62(5) ప్రకారం జైలు శిక్ష అనుభవిస్తున్నవారు, విచారణ ఖైదీలు, చట్టబద్ధమైన కస్టడీలో ఉన్నవారు ఎన్నికలలో ఓటు వేయకూడదు. ఇలా దేశంలో ఐదు లక్షల మంది ఓటు హక్కు హరించడం వల్ల ఎన్నికల ఫలితాలు తారుమారయ్యే అవకాశాలు కూడా లేకపోలేదు. గ్రామాల్లో వార్డు స్థాయి ఎన్నికల్లో ఈ ఆస్కారం ఎక్కువగా ఉంటుంది. ఎన్నికలకు రెండు రోజుల ముందు ఏదో ఫిర్యాదుపై పది మందిని జైలుకు పంపితే వారి ఓట్లు పడక గెలుపోటములు మారిపోవచ్చు. విచిత్రమేమిటంటే బెయిల్‌పై ఉన్నవారు మాత్రం ఓటు వేయవచ్చు. మన జైళ్లలో విచారణ ఖైదీలే 80% ఉన్నారు. కాబట్టి ఓటు హక్కు విషయంలో శిక్ష పడ్డవారిని, విచారణ ఖైదీలను విడిగా చూడవలసిన అవసరం ఉంది. దోషిగా తేలిన వ్యక్తి బెయిల్‌పై బయట ఉంటే ఓటు వేయగలిగితే, కోర్టు ద్వారా నేరానికి పాల్పడినట్లు ఇంకా నిర్ధారణ కాని వ్యక్తి హక్కు మాత్రం నిరాకరించబడుతోంది. ఎన్నికల చట్టంలోని ఈ నిబంధనను సవాలు చేస్తూ కొందరు కోర్టును ఆశ్రయించారు. అయినా కోర్టు, ప్రభుత్వం, ఎన్నికల సంఘం ఏకాభిప్రాయానికి రాలేకపోయాయి. 1997లో ఖైదీలకు ఓటు హక్కును కోరుతూ వేసిన పిటిషన్‌ను సుప్రీం కోర్టు తిరస్కరిస్తూ, అటువంటి నిషేధం ఎందుకు అనే దానికి కొన్ని కారణాలను తెలిపింది. జైలులోని ప్రతి వ్యక్తి ఓటు వేయడానికి భద్రతా ఏర్పాట్ల కోసం పెద్ద ఎత్తున పోలీసు బలగాలు అవసరమవుతాయి. తన ప్రవర్తన ఫలితంగా జైలులో ఉన్న వ్యక్తి సమాన స్వేచ్ఛను పొందలేడు. నేర నేపథ్యం ఉన్న వ్యక్తులను ఓటు హక్కుకు దూరంగా ఉంచడం సామాజిక అవసరం అని సుప్రీం పేర్కొంది. ఏప్రిల్ 2019లో ముగ్గురు న్యాయ విద్యార్థులు ఖైదీలకు ఓటు వేసే హక్కు, ప్రజాప్రాతినిధ్య చట్టం, 1951కి సవరణలు కోరుతూ సుప్రీం కోర్టులో ప్రజా ప్రయోజన వ్యాజ్యం వేశారు. మన దేశంలో నేర, న్యాయ వ్యవస్థ స్థితిగతులను పునఃపరిశీలించడం చాలా ముఖ్యం. చట్టాన్ని ఉల్లంఘించిన వారిని పౌరులుగా తీర్చిదిద్ది తిరిగి సమాజానికి అందించే లక్ష్యంగా ఉన్న సంస్కరణాత్మక వ్యవస్థలో ఓటు హక్కు ఒక భాగం అని వారు సుప్రీంను కోరారు. ఫిబ్రవరి 2022 లో ఢిల్లీ హైకోర్టులో వేసిన పిటిషన్‌ను కోర్టు తిరస్కరించింది. అది శాసన నిర్ణయమని, అందులో కోర్టు జోక్యం కలిగించుకోలేదని పేర్కొంది. అక్టోబర్ 2022 లో దాఖలైన మరో పిటిషన్ ప్రస్తుతం సుప్రీం కోర్టు పరిశీలనలో ఉంది. ప్రజాప్రాతినిధ్య చట్టం, 1951లోని సెక్షన్ 62(5)లోని చట్టబద్ధతని పరిశీలించేందుకు సుప్రీం అంగీకరించింది. కేంద్ర ప్రభుత్వానికి, ఎన్నికల కమిషన్‌కు నోటీసు పంపి వాటి అభిప్రాయాన్ని కోరింది. ఆ తరవాతే పిల్ విచారణకు చేపట్టనుంది. ప్రజాస్వామ్యంలో ఓటు పౌరుడికి ప్రాథమిక హక్కుగా గుర్తించాలి. దేశంలోని పరిస్థితులపై, సమస్యలపై మాట్లాడటానికి పౌరులకు అరుదైన అవకాశాన్ని ఎన్నికలిస్తాయి. జైలు ఖైదీలుగా వారి డిమాండ్ల కోసం ప్రచారం చేసే అవకాశం కూడా ఈ సందర్భంగా లభిస్తుంది. ఓటు హక్కును నిరాకరించడం ఖైదీని సమాజానికి మరింత దూరం చేయడమే అవుతుంది. ఎన్నికల మేనిఫెస్టోల్లో జైలు పరిస్థితులు లేదా చట్టాల మెరుగుదలకు సంబంధించి వాగ్దానాలు కూడా ఉండాలి. ఇక్కడ గమనించవలసిన విషయమేమిటంటే చట్టాలు వివిధ ప్రభుత్వాలతో రూపొందించబడ్డాయి, అవసరమైతే మార్చబడతాయి. హక్కులు మాత్రం ప్రాథమికమైనవి, స్థిరమైనవి. అందువల్ల ఓటు హక్కులాంటి ప్రాథమిక హక్కు వ్యక్తి జైలు శిక్ష లేదా శిక్షా స్థితిపై ఆధారపడి ఉండకూడదు. ఖైదీల ఓటు హక్కును నిషేధించిన అతి కొద్ది దేశాల్లో భారత్ ఒకటి. 2018లో అమెరికాలోని ఖైదీలు దేశ వ్యాప్త సమ్మె జరిపి ప్రధాన డిమాండుగా ఓటు హక్కును సాధించారు. జైలు శిక్ష అనుభవిస్తున్న వారిని నేరం, శిక్షలవారీగా విభజించి వారికి ఓటు హక్కు కల్పించాలని వారు డిమాండ్ చేశారు. ఐరోపా, స్విట్జర్లాండ్, ఫిన్లాండ్, నార్వే, డెన్మార్క్, ఐర్లాండ్, స్పెయిన్‌లలో ఖైదీల ఓటింగ్‌ను ఇప్పటికే అనుమతించారు. రోమానియా, ఐస్‌లాండ్, నెదర్లాండ్స్, స్లోవేకియా, లక్సెంబర్గ్, సైప్రస్, జర్మనీ వంటి దేశాల్లో ఓటింగ్ అనుమతించబడుతుంది కాని అది శిక్షా కాలం తదితర షరతులకు లోబడి ఉంటుంది. నేర తీవ్రతను బట్టి ఓటు నిరాకరణను అదనపు పెనాల్టీగా వారి హక్కును రద్దు చేస్తారు. బల్గేరియా పదేళ్ల కంటే తక్కువ శిక్ష పడినవారిని ఓటు వేయడానికి అనుమతిస్తుంది. ఆస్ట్రేలియాలో ఈ పరిమితి ఐదు సంవత్సరాలు ఉంది. 2006లో ఐరిష్ ప్రభుత్వం తన ఖైదీలందరికీ ఓటు వేసే హక్కును ఇచ్చింది. ఖైదీలతో సహా పౌరులందరికీ ఓటు హక్కు కల్పించే అత్యుత్తమ పౌర హక్కుల అమలు ద్వారా ఐర్లాండ్ తన మానవ హక్కులకు కట్టుబడి ఉంది. ఇరాన్, ఇజ్రాయెల్, పాకిస్తాన్ వంటి దేశాలు ఖైదీలకు ఎన్నికలలో ఓటు వేయడానికి అవకాశం కల్పిస్తున్నాయి. ఆఫ్రికా దేశాలైన దక్షిణాఫ్రికా, ఘనా, కెన్యా, బోట్స్వానా కూడా తమ ఖైదీలకు ఎన్నికలలో ఓటు హక్కును అందిస్తున్నాయి. అయితే దోషులుగా నిర్ధారించబడిన ఖైదీలపై నిషేధం ఉంటుంది. ఫ్రాన్స్ లో ఎన్నికలలో ఖైదీలు ఓటు వేయడానికి ఎటువంటి నిషేధం లేదు. ఇలా చాలా దేశాల్లో కొన్ని పరిమితులకు లోబడి విచారణ ఖైదీలే కాదు శిక్ష అనుభవిస్తున్న ఖైదీలు కూడా ఇతర పౌరుల వలె ఓటు వేయడానికి అర్హులు. చట్టాన్ని ఉల్లంఘించినట్లు ఇంకా రుజువు కాని అండర్ ట్రయల్, నిర్బంధ ఖైదీలను నిర్దోషులుగా పరిగణించాలని, వారి హక్కులకు భంగం కలిగించరాదనే ఏకాభిప్రాయం చాలా దేశాల్లో ఉంది. మన దేశంలో విచారణ ఖైదీల ఓటు హక్కు విషయంలో ప్రజాస్వామ్యవాదులు కోర్టు తలుపులు పదే పదే తట్టడం తప్ప పరిష్కారం దిశగా ఒక్క అడుగు పడడంలేదు. న్యాయస్థానాల పరిధి దృష్ట్యా అవి ప్రభుత్వాన్ని నిలదీసే పరిస్థితి లేదు. కోర్టు నోటీసులు పంపినా కేంద్ర విభాగాల నుండి తగిన స్పందన రావడం లేదు. గత తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లో 80 ఏళ్ల పైబడిన వృద్ధులకు, దివ్యాంగులకు ఇంటి నుండే ఓటేసే అవకాశం కొత్తగా కల్పించారు. ఎన్నిక విధుల్లో పాల్గొనే వారికి పోస్టల్ బ్యాలెట్ విధానం ఉంది. వీటిని పాటిస్తే పోలింగ్ స్టేషన్ దాకా తరలించేందుకు భద్రతా ఏర్పాట్ల కోసం పోలీసు సిబ్బంది సరిపోదు అనే ప్రశ్న ఉత్పన్నం కాదు. నిజాయితీగా ఓటింగ్ జరగడమంటే యోగ్యులైన పౌరులందరికీ తమ హక్కును వినియోగించుకొనే అవకాశం ఈయడమే అని శాసనకర్తలు గ్రహించాలి. ప్రజాప్రాతినిధ్య చట్టం, 1951లోని సెక్షన్ 62(5) చట్ట సవరణపై తక్షణం దృష్టి సారించాలి.

# అపార అనుభవశాలి సంజీవయ్య



దామోదరం సంజీవయ్య ఆంధ్రప్రదేశ్ రెండవ ముఖ్యమంత్రి, అలాగే తొలి దళిత ముఖ్యమంత్రి. సంయుక్త మద్రాసు రాష్ట్రంలో, ఆంధ్రరాష్ట్రంలో, కేంద్ర ప్రభుత్వంలో అనేకసార్లు ఆయన మంత్రి పదవులు నిర్వహించగా, రెండుసార్లు అఖిల భారత కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులుగా పనిచేసిన ప్రత్యేకత ఆయనది. అలాగే కాంగ్రెస్ పార్టీ తొలి దళిత అధ్యక్షులు కూడా. 38 ఏళ్ల చిన్న వయసులోనే ముఖ్యమంత్రి అయిన ఘనత ఆయనకే దక్కింది. వివిధ శాఖల్లో మంత్రిగా పని చేసిన గొప్ప రాజకీయవేత్త, అపార అనుభవశీలి, స్నేహశీలి, సౌమ్యుడు, సాహితీవేత్త, ఆదర్శప్రాయుడు, చిరస్మరణీయుడు దామోదరం సంజీవయ్య.దామోదరం సంజీవయ్య, పారిశ్రామికాభివృద్ధికి ప్రభుత్వంలో తెలుగు భాష వాడుక అధికం చేయడం, భూసంస్కరణల అమలు ఇలా ఎన్నో నిర్మాణాత్మక కార్యక్రమాలు ఆయన హయాంలో చేపట్టారు.

దామోదరం సంజీవయ్య (ఫిబ్రవరి 14,1921 – మే 8,1972) 1921 ఫిబ్రవరి 14న కర్నూలు జిల్లా, కల్లూరు మండలంలో, కర్నూలు నుండి ఐదు కిలోమీటర్ల దూరములో ఉన్న పెద్దపాడు లో చదువుకోవటానికి అవకాశాలు లేని ఒక దళిత నిరుపేద కుటుంబంలో మునెయ్య, సుంకులమ్మ దంపతులకు జన్మించారు.

పేద కుటుంబంలో పుట్టినా పట్టుదలే పెట్టుబడిగా 'లా' డిగ్రీ సాధించిన అనన్యుడు. పెద్దపాడులో 4వ తరగతి వరకు చదివి ఆ తరువాత కర్నూలులోని అమెరికన్ బాప్టిస్ట్ మిషన్ పాఠశాలలో చేరారు. 1935లో కర్నూలు మున్సిపాలిటీ ఉన్నత పాఠశాలలో చేరి 1938లో ఎస్.ఎస్.ఎల్.సీ జిల్లాలోనే ప్రథమునిగా ఉత్తీర్ణుడయ్యారు. తరువాత చిన్నయ్య ఆర్థిక సహాయముతో అనంతపురం దత్తమండల కళాశాలలో గణితము, ఖగోళ శాస్త్రములు అధ్యయనము చేశారు. 1942లో బీ.ఏ పూర్తి చేసిన తర్వాత జీవనోపాధి కొరకు అనేక చిన్నా చితక ఉద్యోగాలు చేశారు. అప్పుడు రెండవ ప్రపంచ యుద్ధము వలన ఉద్యోగాలు దొరకడము చాలా కష్టముగా ఉంది. సంజీవయ్య కర్నూలు పట్టణ రేషనింగ్ ఆఫీసులో గుమస్తాగా 48.80 రూపాయల జీతముతో ఉద్యోగములో చేరారు. 1944 లో కొంతకాలము మద్రాసు కేంద్ర ప్రజా పనుల శాఖ కార్యాలయములో సహాయకునిగా పనిచేశాడు. 1945 జనవరిలో కేంద్ర ప్రజా పనుల శాఖ తనిఖీ అధికారిగా బళ్లారిలో పని చేశారు. ఈ గజెటెడ్ హోదా కల ఉద్యోగము డిసెంబరు 1945 లో రద్దయ్యేదాకా 11 నెలల పాటూ పని చేశారు. ఆ తరువాత కొంత సమయము మద్రాసులోని పచ్చయప్ప పాఠశాలలో అధ్యాపకునిగా పని చేసారు.

సంజీవయ్య 1946లో అప్పటి బళ్లారి జిల్లా జడ్జి కే.ఆర్.కృష్ణయ్య చెట్టి ప్రోత్సాహముతో మద్రాసు లా కాలేజీలో 'ఎఫ్.ఎల్' లో చేరారు. అప్పట్లో కాలేజిలో స్కాలర్‌షిప్పు ఇచ్చే పద్ధతి ఉండేది కాదు. అందువలన సంజీవయ్య మద్రాసు జార్జ్‌టౌన్ లోని ప్రోగ్రెస్సివ్ యూనియన్ ఉన్నత పాఠశాలలో పార్ట్ టైం గణిత అధ్యాపకునిగా పనిచేశారు. అక్కడ ఇచ్చే 90 రూపాయల జీతముతో హాస్టలు ఖర్చులు భరించేవాడు. లా చదువుతున్నపుడు సంజీవయ్యకు రోమన్ న్యాయానికి సంబంధించిన లాటిన్ పదాలు గుర్తు పెట్టుకోవడము కష్టమయ్యేది. లాలో ఆయనకు సహాధ్యాయి అయిన ప్రముఖ రచయిత రావిశాస్త్రి వాటిని తెలుగు పాటగా మలిచి పాడుకుంటే బాగా గుర్తుంటాయని సలహా ఇచ్చారు. లా చదివే రోజుల్లో సంజీవయ్య చంద్రగుప్త అనే నాటకములో పాత్ర ధరించాడు. శివాజీ అనే ఇంకొక నాటకాన్ని తామే రచించి రంగస్థలము మీద ప్రదర్శించారు. ఈయన గయోపాఖ్యానము గద్యముగా రచించారు. అయితే ఇందులో ఏ ఒక్కటి ప్రస్తుతము లభ్యము అవుటలేదు.లా పట్ట చేతపుచ్చుకొని సంజీవయ్య 1950 అక్టోబర్ లో మద్రాసు బార్ లో న్యాయవాదిగా నమోదు చేసుకొన్నాడు. ఆయన గణపతి వద్ద ఆ తరువాత జాస్తి సీతామహా లక్ష్మమ్మ వద్ద సహాయకునిగా పనిచేశారు.

సంజీవయ్యకు విద్యార్థిగా ఉన్న రోజుల్లో రాజకీయాలపై, స్వాతంత్ర్యోద్యమముపై ఏమాత్రము ఆసక్తి చూపలేదు. కానీ లా అప్రెంటిసు చేస్తున్న సమయములో వివిధ రాజకీయ నాయకుల పరిచయము, సాంగత్యము వలన రాజకీయాలలో ప్రవేశించాలనే ఆసక్తి కలిగినది. సంజీవయ్య మంచి వక్త. తెలుగులోనూ, ఇంగ్లీషులోనూ ధారాళంగా, మనోరంజకంగా మాట్లాడేవారు. 1950 జనవరి 26న రాజ్యాంగము అమలు లోకి రావడముతో అప్పటి దాకా రాజ్యాంగ రచన నిర్వహించిన భారత రాజ్యాంగ సభ ప్రొవిజనల్ పార్లమెంట్ గా అవతరించింది. అయితే ప్రొవిజనల్ పార్లమెంటులో, రాష్ట్రాల శాసనసభలలో రెండిట్లో సభ్యత్వము ఉన్న సభ్యులు ఏదో ఒక సభ్యత్వముని ఎన్నుకోవలసి వచ్చింది. షెడ్యూల్డ్ కులమునకు చెందిన ఎస్.నాగప్ప అలా తన శాసనసభ సభ్యత్వము అట్టిపెట్టుకొని ప్రొవిజనల్ పార్లమెంటుకు రాజీనామా చేయడముతో ఆ స్థానమును పూరించడానికి బెజవాడ గోపాలరెడ్డి, ఆంధ్ర రాష్ట్ర కాంగ్రెస్ కమిటీ తరఫున సంజీవయ్యను ఎంపిక చేశాడు. ఎన్నికలు జరిగి తొలి విధానసభ ప్రమాణ స్వీకారము చేయడముతో 1952 మే 13 న ప్రొవిజనల్ పార్లమెంటు రద్దయినది.

టంగుటూరి ప్రకాశం పంతులు మంత్రివర్గములో ఆరోగ్యశాఖా మంత్రిగా ఉండగానే సికింద్రాబాదులో పాఠశాల ఉపాధ్యాయినిగా పనిచేస్తున్న కృష్ణవేణిని సంజీవయ్య 1954, మే 7 న పెద్దలు కుదిర్చిన పెళ్ళి చేసుకున్నాడు. వీరికి సంతానము లేదు. సుజాత అను ఒక బాలికను దత్తత తీసుకున్నారు. ఆంధ్ర ప్రదేశ్ ముఖ్యమంత్రిగా ఉన్న సంజీవరెడ్డి తన ప్రత్యర్థి అయిన పిడతల రంగారెడ్డిని దెబ్బకొట్టాలని కర్నూలు జిల్లాలోని బస్సురూట్లను జాతీయాకరణ చేశారు. అప్పుడు సుప్రీంకోర్టు వ్యతిరేక వ్యాఖ్యలు చేసినందువల్ల సంజీవరెడ్డి ముఖ్యమంత్రి పదవికి రాజీనామా చేయవలసి వచ్చింది. ఆ స్థానంలో తాత్కాలికంగా కేంద్ర మధ్యవర్తిగా దామోదరం సంజీవయ్యను 1960 జనవరిలో రాష్ట్రానికి తీసుకువచ్చారు. సంజీవయ్య శాసన సభలో అధిక సంఖ్యాకుల బలంతో వచ్చిన వ్యక్తి కాదు. సహజంగా కుల, ముఠా రాజకీయాల మధ్య సతమత మయ్యారు. బలీయమైన రెడ్డి వర్గం ఎ.సి.సుబ్బారెడ్డి నాయకత్వాన ఎదురు తిరిగి సొంత పక్షం పెట్టుకున్నారు. 1962లో ఎన్నికలు జరిగి తిరిగి కాంగ్రెసు పార్టీ అధికారంలోకి వచ్చినపుడు సంజీవయ్య పోటీ చేద్దామను కున్నారు కానీ ఢిల్లీ నాయకత్వం అందుకు అంగీకరించ లేదు. ఎ.సి. సుబ్బారెడ్డి మరీ తలబిరుసు తనంతో కులం పేరు ఎత్తి సంజీవయ్యను ఎద్దేవ చేసారు.1962లో ముఖ్యమంత్రిగా దిగిపోయిన సంజీవయ్య, గవర్నరుకు రాజీనామా సమర్పించిన మర్నాడే సికిందరా బాదులో తన భార్యను వెంట బెట్టుకుని అజంతా టాకీసులో సినిమాకని నడచి వెళ్ళారు. సంజీవయ్య వ్రాసిన లేబర్ ప్రాబ్లమ్స్ అండ్ ఇండస్ట్రియల్ డెవలప్‌మెంట్ పుస్తకాన్ని ఆక్స్ ఫర్డ్ వారు ప్రచురించారు.

1950 – 1952 ప్రొవిజనల్ పార్లమెంటు సభ్యుడుగా, 1952 ఏప్రిల్ 20 – 1953 అక్టోబర్ 1 రాజాజీ మంత్రివర్గములో మద్రాసు రాష్ట్ర మున్సిపల్, సహకార శాఖా మంత్రిగా, 1953 అక్టోబర్ 1 – 1954 నవంబర్ 15 ప్రకాశం మంత్రివర్గములో ఆంధ్ర రాష్ట్ర ఆరోగ్య, హరిజనోద్ధరణ, పునరావాస శాఖా మంత్రిగా, 1955 మార్చి 28 – 1956 నవంబర్ 1 బెజవాడ గోపాలరెడ్డి మంత్రి వర్గములో ఆంధ్ర రాష్ట్ర రవాణా, వాణిజ్య పన్నుల శాఖా మంత్రిగా, 1956 నవంబర్ 1 – 1960 జనవరి 10 నీలం సంజీవరెడ్డి మంత్రి వర్గములో ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర శ్రమ, స్థానిక స్వయం పరిపాలనా శాఖ మంత్రిగా, 1960 జనవరి 11 – 1962 మార్చి 29 ఆంధ్ర ప్రదేశ్ ముఖ్యమంత్రిగా, 1962 జూన్ – 1964 జనవరి 6 అఖిల భారత కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు. 1964 జనవరి 24 – 1964 జూన్ 9 నెహ్రూ ప్రభుత్వములో కేంద్ర శ్రమ, ఉద్యోగ శాఖామంత్రిగా, 1964 జూన్ 9 – 1966 జనవరి 23 లాల్ బహుదూర్ శాస్త్రి ప్రభుత్వములో కేంద్ర శ్రమ, ఉద్యోగ శాఖమంత్రిగా, 1966 జనవరి 24 – 1967 మార్చి 12 ఇందిరా గాంధీ ప్రభుత్వములో కేంద్ర పరిశ్రమల శాఖామంత్రి 1970 ఫిబ్రవరి 18 – 1971 మార్చి 18 ఇందిరా గాంధీ ప్రభుత్వములో కేంద్ర శ్రమ, పునరావాస శాఖ మంత్రిగా, 1971 మార్చి 18 నుండి 1972 మే 7 వరకు అఖిల భారత కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడుగా పని చేశారు. 1967లో ఎన్నికల ప్రచార సమయములో విజయవాడ నుండి హైదరాబాదుకు వస్తుండగా రోడ్డు ప్రమాదానికి గురయ్యాడు. ఆ ప్రమాదం నుంచి పూర్తిగా ఎన్నటికి కోలుకో లేకపోయారు. 1972 మే 7 వ తేదీ రాత్రి 10:30 గంటల ప్రాంతములో ఢిల్లీలో గుండె పోటుతో మరణించారు. ఆయన స్మారకార్థం పాటిగడ్డ సమీపమున ఒక ఉద్యానవనమును పెంచి ఆయన పేరు మీదుగా సంజీవయ్య పార్కు అని పేరు పెట్టారు. 2008 లో విశాఖపట్నంలో స్థాపితమైన ఆంధ్ర ప్రదేశ్ నేషనల్ లా యూనివర్సిటీకి ఆయన జ్ఞాపకార్థం 2012 లో దామోదరం సంజీవయ్య నేషనల్ లా యూనివర్సిటీ అని పేరుమార్చారు.

## బంజారాల ఆరాధ్య దైవం
# సేవాలాల్ మహారాజ్



సంత్ సేవాలాల్ మహారాజ్‌ను లంబాడీలు దేవుడిగా భావించి కొలుస్తారు. ఆయన జయంతిని పండుగలా జరుపు కొంటారు. గిరిజ నులకు చైతన్యం కలిగించి, వారికి దశ – దిశను చూపి, హైందవ ధర్మం గొప్పదనం, విశిష్టతలను తెలియ జేయడానికే సేవాలాల్ మహారాజ్ జన్మించారని పేర్కొంటారు. బంజారా జాతి ఔన్నత్యాన్ని ప్రపం చానికి చాటేలా అహింసా సిద్ధాం తానికి పునాదులు వేసి, సంత్ సేవాలాల్ ఇతర కులాల వారికి కూడా ఆదర్శ మూర్తిగా నిలిచారు. 1739 ఫిబ్రవరి 15న అనంతపురం జిల్లా రాంజీనాయక్ తండాలో సేవాలాల్ మహారాజ్ జన్మించారు. జగదాంబ మాతనే తన మార్గ దర్శకురాలిగా, గురువుగా స్వీకరిం చి ఆమె ఆదేశానుసారం బంజారాల సేవలో నిమగ్న మయ్యారు. సేవా లాల్ ప్రజల మూఢ విశ్వాసమైన జంతుబలికి తీవ్ర వ్యతిరేకి. బంజా రాలు రాజుల కాలం నుంచి బ్రిటిష్ కాలం వరకు వివిధ రాజ్యాలకు అవసరమైన యుద్ధ సామాగ్రిని చేరవేస్తూ సంచార జీవనం సాగిస్తుండే వారు. రాజుల కాలం నుం చి బ్రిటిష్ కాలం వరకు బంజారాలు ఆయా రాజ్యాలకు అవసరమైన యుద్ధ సామాగ్రిని చేరవేస్తూ సంచార జీవనం సాగించే వారు. ఆ క్రమంలో బ్రిటిష్, ముస్లిం పాలకుల మత ప్రచారంతో బంజా రా సమాజం అనేక ఇబ్బందులకు గురయ్యింది. అలాంటి పరిస్థితుల లో బంజారాలను మంచి మార్గంలో నడిపించడానికి సేవాలాల్ అవత రించారని చెపుతారు.సాతీ భవానీ (సప్త మాతృకల)' పూజా విధానా లు ఆచరించే బంజారాల జాతికి ఆయనే దార్శనికుడు. ఆయన బోధనల ద్వారా బంజారా జాతి నడచుకుంది. లిపిలేని బంజారాల భాషను ఒక పద్ధతిగా మార్చాడు.

సేవాలాల్ శివ పూజారి. ఆయన తండ్రి, తాతలు తెగ పెద్దలు. తొమ్మిది రోజుల పాటు పెళ్లికాని యువతులు తీజ్ ఉత్సవాల్లో పాల్గొని తమకు వివాహం కావాలని పూజలు చేయడం తీజ్ ఉత్సవ సాంప్రదాయం. సంత్ సేవాలాల్ మహారాజ్ ప్రజల కోసం చేసిన ఉద్యమాలలో ధర్మ ప్రచారం, ఆర్థిక సంస్కరణలు, మత మార్పిడులను అరికట్టడం వంటివి ఉన్నాయి. సన్మార్గంలో తన జాతిని నడిపించి భారత దేశంలోని దాదాపు 10 కోట్లకు పైగా బంజారా లకు ఆరాధ్య దైవంగా ఆయన నిలిచారు. సేవాలాల్ మహరాజ్ ప్రజల మేలు కోసం అనేక ఉద్యమాలు చేశారు. వీరిలో 'పెరిఫర్' ఒకటి. ధర్మ ప్రచారం, ఆర్థిక సంస్కరణలు, మత మార్పిడులు అరికట్టడం, క్షేత్ర ధర్మాన్ని రక్షించడం మొదలైనవి ముఖ్యమైనవి. అహింస మహా పాపమని, మద్యం, ధూమ పానం శాపమని హితవు పలికాడు. ఆ రోజుల్లో నే బంజారాల పరువు ప్రతిష్టల గురించి ఊహించి అహింస సిద్ధాంతానికి పునాది వేశాడు. సంత్ సేవాలాల్ మహారాజ్ మహి మలు అద్భుతమైనవిగా చెప్పు కుంటారు. మహిమల గురించి అనేక కథనాలు ఉన్నాయి. వాటిలో పురుషున్ని స్త్రీగా మార్చడం, ఒక ముంత బియ్యంతో 10,000 మందికి భోజనాలు పెట్టడం, చనిపోయిన వ్యక్తిని మూడు దినాల తరువాత బ్రతికించడం, విషం కలిపిన తీపి వంటకాలను నిర్వీర్యం చేయడం. ఉధృతంగా పారే ప్రవాహాన్ని ఆపి తమ తండా ప్రజలను, ఆవులను దాటించడం లాంటి మహిమలను ప్రదర్శించారని చెపుతారు. బంజారాలు ఎవరికీ హాని తలపెట్టేవారు కాదని, సహాయ గుణం విరివిగా కలవారని, ధైర్య సాహసాలకు ప్రతీకలనీ చరిత్ర ద్వారా స్పష్టం అవుతున్నది. బంజా రాలు రాజపుత్రుల వలె ధృఢ కాయు లని, చరిత్ర కారుడు కల్నల్ టాడ్ పేర్కొన్నాడు. మధ్య యుగంలో మహమ్మద్ ఘోరీకి వ్యతిరేకంగా పృథ్వీరాజ్ చౌహాన్ సైన్యంలో బంజారాలు వీరోచితంగా పోరాడి నట్లు చరిత్ర చెపుతున్నది. దక్కన్ పీఠభూమిలో లంబాడీలు కాకతీయుల కంటే ముందే ఉన్నా రని, సంచార జాతివారైనా వీరు రజాకార్లతో పోరాడారని, నవాబు లు వారి ధైర్యసాహసాలకు మెచ్చి భూములను ఇనాములుగా ఇచ్చా రని గ్రంథస్థం అయి ఉంది. సభ్య సమాజానికి బహు దూరంగా, అడవి తల్లి ఒడిలో ఉంటూ, అటవీ వనరులపై ఆధార పడుతూ, ప్రత్యేక జీవన విధానం కలిగి ఉన్న, అంతగా అభివృద్ధి చెందని తెగల సంక్షేమం కోసం కేంద్ర రాష్ట్ర ప్రభు త్వాలు ప్రణాళికా బద్ధ కార్యక్ర మాలు అమలు చేస్తున్నా, ఇంకా చేయాల్సిన అవసరం అనివార్యం గా ఉంది. తరతరాలుగా జాతి వివక్షకు గురవుతూ ఆర్థిక, సామాజిక, రాజకీయ అభివృద్ధిలో వెనుకబడి ఉన్న లంబాడాలను అభివృద్ధి చేయాల్సిన అవసరముంది.

# కరీంనగర్‌లో పాగా వేసింది ఎవరు



**కరీంనగర్ :** పార్లమెంటు ఎన్నికలకు గడువు సమీపిస్తోంది. దీంతో తెలంగాణలో మూడు ప్రధాన పార్టీలు ఎన్నికలపై దృష్టి సారించాయి. అసెంబ్లీ ఎన్నికల్లో గెలుపుతో ఉత్సాహంగా ఉన్న కాంగ్రెస్ లోక్‌సభ ఎన్నికల్లోనూ మెజారిటీ స్థానాలు గెలుస్తామని ధీమాతో ఉంది. ఇక గత ఎన్నికల్లో అనూహ్యంగా నాలుగు ఎంపీ సీట్లు గెలిచిన బీజేపీ ఈసారి మరో నాలుగు అంటే మొత్తం 8 స్థానాలు గెలవాలని భావిస్తోంది. ఈమేరకు వ్యూహరచన చేస్తోంది. ఇక అసెంబ్లీ ఎన్నికల్లో ఓడిపోయి డీలా పడిన బీఆర్ఎస్.. లోక్‌సభ ఎన్నికల్లో అయినా గెలిచి పరువు, పార్టీని కాపాడుకోవాలనుకుంటోంది. ఈమేరకు గులాబీ పార్టీ తరఫున కేసీఆర్, హరీశ్‌రావు పార్టీ బలోపేతం కోసం శ్రమిస్తున్నారు. కరీంనగర్ ఉద్యమాలకు పురిటి గడ్డ. మలి విడత తెలంగాణ ఉద్యమానికి ఊపిరులు ఊదిన గడ్డ. రెండు దశాబ్దాలుగా కరీంనగర్ బీఆర్ఎస్‌కు కంచుకోటగా ఉంది. బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ కూడా ఇక్కడి నుంచి పోటీచేసి గెలిచి తెలంగాణ ఉద్యమానికి మంరిత ఊపు తెచ్చారు. తెలంగాణ సాధించుకున్న తర్వాత 2014లో జరిగిన లోక్‌సభ ఎన్నికల్లో బీఆర్ఎస్ అభ్యర్థి వినోద్‌కుమార్ విజయం సాధించారు. అయితే 2019లో ఇక్కడ అనూహ్యంగా బీజేపీ అభ్యర్థి బండి సంజయ్ విజయం సాధించారు. దీంతో బీర్ఎస్‌కు కంచుకోటగా ఉన్న కరీంనగర్‌లో కమలం జెండా తొలిసారి పాతినట్లయింది. కరీంనగర్ నుంచి ఈసారి బీజేపీ, బీఆర్ఎస్ నుంచి పాత కాపులే బరిలో ఉంటారని తెలుస్తోంది. బీఆర్ఎస్ నుంచి వినోద్‌కుమార్ పోటీ చేస్తారని ఇటీవలే ఆ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ప్రకటించారు. ఇక బీజేపీ నుంచి కూడా సంజయ్ బరిలో ఉండడం ఖాయమైనట్లు సమాచారం. అయితే ఆ పార్టీలో ఉదయ్‌నందన్‌రెడ్డి కూడా టికెట్ కోసం పోటీ పడుతున్నారు. కానీ, బీజేపీ అధిష్టానం సంజయ్‌వైపే మొగ్గు చూసే అవకాశం ఉంది. ఒకవేళ సంజయ్‌కు జహీరాబాద్ టికెట్ ఇస్తే, కరీనంగర్‌ను ఉదయ్‌నందర్‌రెడ్డిని పోటీకి దించే అవకాశం ఉంది. ఇక కాంగ్రెస్ మాత్రం కొత్త అభ్యర్థి వేటలో పడింది. గతంలో ఇక్కడ ఎంపీగా పోటీ చేసిన పొన్నం ప్రభాకర్ అసెంబ్లీ ఎన్నికల్లో హుస్నాబాద్ నుంచి గెలిచారు. దీంతో ఆయన పోటీ చేసే అవకాశం లేదు. అసెంబ్లీ ఎన్నికల్లో ఓడిపోయిన పురుమళ్ల శ్రీనివాస్, రాజేందర్‌రెడ్డి పేర్లు గటిగా వినిపిస్తున్నాయి. ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డిని కూడా బరిలో దింపే అవకాశం ఉంది. ఇక కరీంనగర్ బరిలో ప్రధాన పోటీ బీఆర్ఎస్, బీజేపీ మధ్యే ఉంటుందని అంతా భావిస్తున్నారు. అయితే ఈసారి కాంగ్రెస్ అధికారంలోకి వచ్చినందున గట్టి పోటీ ఉంటుందని భావిస్తున్నారు. ఇటీవల బీఆర్ఎస్ నిర్వహించిన అంతర్గత సర్వేలో బీజేపీనే మళ్లీ గెలుస్తుందని తేలిందట. ఇంకో షాకింగ్ విషయం ఏమిటంటే.. బీఆర్ఎస్ అభ్యర్థి వినోద్‌కుమార్ మూడో స్థానానికి పరిమితమవుతాడని తేలిందట. దీంతో గులాబీ నేతల్లో టెన్షన్ కనిపిస్తోంది. కరీంనగర్ పార్లమెంటు పరిధిలో కాపు ఓట్లే కీలకంగా మారనున్నాయి. బండి సంజయ్ మున్నూరు కాపు సామాజిక వర్గానికి చెందిన నేత. బీసీ నేతగా ఆయనకు కాపులతోపాటు, ముదిరాజ్‌లు, పద్మశాలీలు, యాదవులు మద్దతు ఇస్తున్నారు. ఎస్సీ వర్గీకరణకు కట్టుబడి ఉన్నామని మోదీ ప్రకటించిన నేపథ్యంలో మాదిగలు బీజేపీకే మద్దతు ఇచ్చే అవకాశం ఉంది. ఇక వినోద్‌కుమార్ వెలమ జామాజికవర్గం నేత. కరీంనగర్ ఒకప్పుడు వెలమలకు అడ్డా. అయితే దొరల ఆధిపత్యం ఏమిటి అన్న భావన సొంత పార్టీలోనే నెలకొంది. మరోవైపు అసెంబ్లీ ఎన్నికల్లోటమి, పార్టీ అధిష్టాన పట్టించుకోవడం లేదని కేడర్‌లో ఉన్న అసంతృప్తి ఆ పార్టీ అభ్యర్థికి మైనస్ పాయింట్లుగా మారాయి. ఇక కాంగ్రెస్ రెడ్డి అభ్యర్థిని నిలపాలని భావిస్తోంది. అదే సమయంలో వెలిచాల జగపతిరావు తనయుడు రాజేందర్‌రావు కాంగ్రెస్ టికెట్ కోసం తీవ్రంగా ప్రయత్నిస్తున్నారు. అయితే ఈయన కూడా వెలమ సామాజికవర్గం నేతనే. ఇక కాంగ్రెస్ కరీనంగర్‌లో ఉన్న రెడ్డి ఓటర్లు, మైనారిటీ ఓటర్లను నమ్ముకుంది. అందుకే రెడ్డి సామాజికవర్గం నేతను బరిలో నిలపాలని భావిస్తోంది. అయితే జీవన్‌రెడ్డికి టికెట్ ఇవ్వొచ్చని ప్రచారం జరుగుతోంది. అయితే అగ్రవర్ణ నేతల నడుమ బీజేపీ లాభ పడవచ్చన్న అభిప్రాయం వ్యక్తమవుతోంది. లోక్‌సభ ఎన్నికల్లో ఈసారి జాతీయ పార్టీల అభ్యర్థులనే గెలిపిస్తారని విశ్లేషకులు భావిస్తున్నారు. ప్రాంతీ బీఆర్ఎస్‌కు అవకాశం దక్కక పోవచ్చని అంచనా వేస్తున్నారు.

# బీబీ పాటిల్, పోచారం కొడుకుల మధ్య పోటీ





**హైదరాబాద్ :** జహీరాబాద్ లోక్‌సభ స్థానాన్ని దక్కించుకోడానికి బిఆర్ఎస్‌లో తీవ్ర పోటీ నెలకొంది. ఎన్నికల్లో పోటీ చేయడానికి ఎంపీ పాటిల్, మాజీ స్పీకర్ పోచారం వర్గాలు తలపడుతున్నాయి. జహీరాబాద్ పార్లమెంట్ స్థానం నుంచి పోటీ చేసేందుకు బీఆర్ఎస్‌లో ఆశావాహులు ప్రయత్నాలు ముమ్మరం చేశారు. ఈ స్థానం నుంచి సిట్టింగ్ ఎంపీ బీబీ పాటిల్ మరోసారి పోటీ చేసేందుకు ప్రయత్నం చేస్తుండగా... మాజీ స్పీకర్ పోచారం శ్రీనివాస్‌రెడ్డి తనయు డు, ఎన్‌డీసీసీబీ ఛైర్మన్ భాస్కర్ రెడ్డి కూడా బరిలో నిలచేం దుకు సిద్ధమవుతున్నారు. ఈసారి ఎన్నికల్లో ఈ స్థానం నుంచి తన కుమారుడిని బరిలో దించేందుకు శ్రీనివాసరెడ్డి ప్రయత్నా లు ముమ్మరం చేశారు. జహీరాబాద్ పార్లమెంట్ పరిధిలోని కామారెడ్డి జిల్లాలో ఉన్న నాలుగు అసెంబ్లీ స్థానాల్లో కేవలం శ్రీనివాసరెడ్డి మాత్రమే గెలుపొందారు. స్వయంగా కేసీఆర్ కామారెడ్డిలో పోటీ చేసినా ఓడిపోయారుఈ నేపథ్యంలో తనకున్న ఛరిష్మా, యువనేతగా భాస్కర్‌రెడ్డికి యూత్‌లో ఉన్న ఆదరణ నేపథ్యంలో తన కుమారుడికి ఈసారి అవకాశమిస్తే విజయం సాధిస్తారని శ్రీనివాసరెడ్డి భావిస్తున్నారు. ఇదే అం శాన్ని కేసీఆర్ దృష్టికి తీసుకెళ్లేందుకు ప్రయత్నం చేస్తున్నారు. పైగా కేసీఆర్‌కు తనకు ఉన్న సాన్నిహిత్యం నేపథ్యంలో టిక్కెట్టు నిరాకరించబోరనే నమ్ముతున్నారు. మరోవైపు ప్రస్తుత సిట్టింగ్ ఎంపీ బీబీ పాటిల్ మరోసారి పోటీ చేసేందుకు సిద్ధమవుతు న్నారు. ఇప్పటికే ఈ స్థానం నుంచి ఆయన రెండుసార్లు విజయం సాధించారు. కానీ జుక్కల్ మాజీ ఎమ్మెల్యే హన్మంత్‌షిండేకు, పాటిల్‌కు మధ్య దూరం, ప్రజలకు అందుబాటులో లేకపోవడం, అధిష్టానంతో కొంత దూరం పెరగడం పాటిల్‌కు వ్యతిరేకంగా మారాయిసామాజిక సమీకరణల నేపథ్యంలో మహారాష్ట్ర, కర్నాటకు సరిహద్దుగా ఉన్న ఈ పార్లమెంట్ నియోకవర్గం నుంచి తనకు అవకాశమిస్తనే మళ్లీ గెలిచే అవకాశముందని పాటిల్ వర్గం భావిస్తోంది. మరోవైపు జహీరాబాద్ లోక్‌సభ టిక్కెట్ కుమారుడికి ఇప్పించుకోవాలని మాజీ స్పీకర్ పోచారం ప్రయత్నాలు ముమ్మరం చేశారు. ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ గెలుపొందిన నేపథ్యంలో రాష్ట్రంలో హస్తం పార్టీ హావా సాగుతోంది. పైగా అధికారంలోకి వచ్చిన నాటి నుంచి అక్రమ మైనింగ్‌తో పాటు గత ప్రభుత్వ అవకతవకలపై విచారణ చేపడుతోంది. ఈ నేపథ్యంలో స్థానిక కాంగ్రెస్, బీజేపీ నాయకులు బీర్కూర్ ఇసుక క్వారీలో అక్రమాలపై ప్రతిసారీ పోచారం కుటుంబాన్ని ముఖ్యంగా భాస్కర్‌రెడ్డిని టార్గెట్ చేస్తూ విమర్శలు గుప్పిస్తున్నారు. ఒకవేళ పార్టీ అధినేత కేసీఆర్ ఈ అంశాన్ని సీరియస్‌గా తీసుకుంటే భాస్కర్‌రెడ్డికి టిక్కెట్టు ఇస్తారా అన్నది అనుమానంగా ఉంది. ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం ఒక్కొక్కటికీ గత హయంలో జరిగిన అక్రమాలు తవ్వుతోంది. ఎన్నికల సమయంలో ఈ అంశాలను ప్రధాన అస్త్రాలుగా మలుచుకుంటే మొదటికే మోసం వస్తుందన్న టాక్ కూడా వినిపిస్తుంది. ఒకవేళ బీబీ పాటిల్‌కు మూడోసారి అవకాశం ఇస్తే వ్యతిరేకత అంశం ముందుకు వచ్చే సమస్య ఉంది. దీంతో జహీరాబాద్ నుంచి ఎవరికి టిక్కెట్టు ఇస్తారా అన్నది ఆసక్తిగా ఉంది.

# బాబుమోహన్ దారెటు



**మెదక్ :** దోల్ అసెంబ్లీ నియోజకవర్గం నుంచి టీడీపీ తరపున తొలిసారి గెలిచారు బాబూమోహన్. 1998 ఉప ఎన్నికల్లో పోటీ చేసి ఎమ్మెల్యే అయ్యారాయన. తర్వాత 1999లో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో టీడీపీ నుంచే రెండోసారి గెలిచి ఉమ్మడి రాష్ట్రంలో కార్మికశాఖ మంత్రిగా పని చేశారు. ఇక 2014లో గులాబీ కండువా కప్పుకుని మూడోసారి అసెంబ్లీలో అడుగుపెట్టారు బాబూమోహన్. 2018లో బీఆర్ఎస్ టికెట్ రాకపోవడంతో కాషాయంలోకి జంప్ కొట్టారాయన. కమలం పార్టీ తరపున పోటీ నాడు ఘోరంగా ఓడిపోయారు మాజీ మంత్రి. ఇక తాజా అసెంబ్లీ ఎన్నికల్లోనూ అందోల్ నుంచి మరోసారి ఓటమి తప్పలేదు బాబూమోహన్‌కు. ఆ ఓటమితో కొన్నాళ్ళు సైలెంట్‌గా సైడైపోయిన మాజీ మంత్రి.. ఈసారి బీజేపీ ఎంపీ టిక్కెట్ ఆశిస్తున్నారట. ఆ మాట వినగానే పార్టీ పెద్దలు నిర్మొహమాటంగా నో చెప్పేయడంతో హర్ట్ అయిన బాబుమోహన్.. కాషాయ కండువా తీసి పక్కన పడేశారు. బీజేపీతో బంధం తెగిపోయిందని ప్రెస్ మీట్ పెట్టి మరీ క్లారిటీ ఇచ్చేశారు బాబుమోహన్. దీంతో ఇప్పుడు ఆయనఏ గూటి పక్షి అనవుతారోనన్న చర్చ జరుగుతోంది రాజకీయవర్గాల్లో. వాస్తవంగా బాబూమోహన్ బీజేపీపై ఎప్పటి నుంచో అసంతృప్తిగా ఉన్నారట. అసెంబ్లీ ఎన్నికల సమయంలోనూ ఆందోల్ బీజేపీ టికెట్ కోసం బాబుమోహన్ కి ఆయన కొడుకు ఉదయ్ కి కోల్డ్ వార్ నడిచింది. అలాగే తనకు థర్డ్ లిస్ట్‌లో టిక్కెట్ ఇవ్వడాన్ని కూడా అవమానంగా ఫీలయ్యారట. ఒకవైపు బీజేపీ అధిష్టానం ఆయనకు ఆలస్యంగా టికెట్ ఇవ్వడం, అదే సమయంలో అనూహ్యంగా ఆయన కుమారుడు బీజేపీకి గుడ్ బై చెప్పి.. బీఆర్ఎస్‌లో చేరడంతో నాడు ఏం చేయాలో పలుపోలేదట బాబూమోహ న్‌కు. తనను రాజకీయంగా దెబ్బకొట్టేందుకు ప్రత్యర్థులు పన్నిన పన్నాగంలో తన కుమారుడు చిక్కుకున్నాడంటూ అప్పట్లో కన్నీళ్లు కూడా పెట్టుకున్నారాయన. అలాగే బీజేపీలో వర్గ విభేదాలు ఉన్నాయని.. పార్టీ రాష్ట్ర నాయకత్వం తన విషయంలో అంత సానుకూలంగా లేదని కూడా అన్నారు. ఈ పరిణామ క్రమంలోనే బీజేపీకి రాజీనామా చేయాలని నిర్ణయించుకున్నట్టు తాజాగా వెల్లడించారు మాజీ మంత్రి. పార్లమెంట్ ఎన్నికల సమయంలో బాబూ మోహన్ బీజేపీకి బై బై చెప్పడం జహీరాబాద్ పార్లమెంట్ పరిధిలో పార్టీకి ఎంత వరకు నష్టమన్న లెక్కలు తెరమీదికి వస్తున్నాయి. అటు ఆయన తీసుకోబోయే నిర్ణయం ఎలా ఉంటుందన్న ఉత్కంఠ కూడా పెరుగుతోంది. ఈసారి వరంగల్ ఎంపీగా పోటీ చేసేందుకు ఆసక్తి చూపిస్తున్నారట ఆయన. అది ఎస్సీ రిజర్వుడు నియోజకవర్గం కాబట్టి టిక్కెట్ కోసం కాంగ్రెస్, ఃఖీలను సంప్రదిస్తారన్న ప్రచారం జరుగుతోంది. బీఆర్ఎస్ సిట్టింగ్‌కు మరోసారి అవకాశం లేదన్న ప్రచారంతో ఆ దిశగా గట్టి ప్రయత్నం చేస్తున్నట్టు తెలిసింది. మరో వైపు ఆందోల్ నుంచి ఎమ్మెల్యేగా గెలిచి మంత్రి అయిన దామోదర రాజనర్సింహ, బాబు మోహన్ రాజకీయంగా విరోధులు అయినా మంచి సంబంధాలు ఉన్నాయట. దీంతో కాంగ్రెస్ లో చేరుతారన్న ప్రచారం కూడా ఉంది. ఈ పరిస్థితుల్లో బాబూమోహన్ తదుపరి అడుగులు ఎటువైపు పడతాయో చూడాలి.

## 5 ఎకరాల్లోపు వారికే రైతు బంధు




**హైదరాబాద్ :** రైతు బంధు నిబంధనలపై రేవంత్ సర్కార్ కీలక నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది. 5 ఎకరాల లోపు వారికే రైతుబంధు ఇవ్వాలనే ఆలోచలనలో రాష్ట్ర ప్రభుత్వం ఉన్నట్లు సమాచారం. గత ఏడాది వానాకాలం లెక్కల ప్రకారం 68.99 లక్షల మందికి రైతు బంధు సాయం అందింది. 5 ఎకరాల లోపు భూమి ఉన్న రైతుల సంఖ్య 62.34 లక్షలు. 5 ఎకరాల కంటే ఎక్కువ భూమి ఉన్న..రైతుల సంఖ్య 6.65 లక్షలు ఉన్నట్లు రిపోర్టులు చెబుతున్నాయి. వీరి వద్దే మొత్తం 50 లక్షల ఎకరాలు నివేదికలో పేర్కొన్నాయి. 5 ఎకరాల లోపు వారికి రైతుబంధు ఇవ్వాలంటే ఏడాదికి రాష్ట్ర ప్రభుత్వానికి రూ. 15 వేల కోట్లు ఖర్చు అవుతుందని అంచనా వేశారు అధికారులు. ఇలా చేస్తే ఏడాదికి రూ.7 వేల కోట్లు ఆదా అవుతాయని ప్రభుత్వ ఆలోచిస్తున్నట్లు తెలుస్తోంది. గత ప్రభుత్వంలో విచ్చలవిడిగా రైతు బంధు ఇచ్చిందని రేవంత్ సర్కార్ ఆరోపణలు చేసింది. కొండలు, గుట్టలకు కూడా కేసీఆర్ రైతు బంధు ఇచ్చిందని సీఎం రేవంత్ రెడ్డి మీడియాతో జరిగిన చిట్ చాట్ లో అన్నారు. గత ప్రభుత్వ తప్పిదాలను సరి చేస్తామని సీఎం రేవంత్ తెలిపారు. తెలంగాణలో కొత్త ప్రభుత్వం కొలువు దీరింది.. ఇచ్చిన హామీలను నెరవేరుస్తుంది.. తమ కష్టాలు తీరుతాయని అనుకున్న రైతుల ఆశలు ఆవిరి అయ్యాయి. దీనికి కారణం రైతు బంధు నిధులు ఇంకా తమ ఖాతాలో జమ కాకపోవడమే. అధికారంలోకి వచ్చిన వెంటనే రైతు భరోసా కింద ఎకరాకు రూ.15,000 ఆర్థిక సాయాన్ని అందిస్తామన్న కాంగ్రెస్ పార్టీ.. గత ప్రభుత్వం ఖజానాను ఖాళీ చేసిందని, ఈ దఫా పాత పద్దతిలోనే రైతు బంధు ఇస్తామని ప్రకటించింది. అయితే? నెలలు గడుస్తున్నా తమ ఖాతాలో రైతు బంధు సాయం ఇంకా జమ కాకపోవడంతో పెట్టుబడి సాయం కోసం దళారుల దగ్గర అప్పు చేస్తున్నారు. ఇగో పడుతాయి.. అగో పడుతాయి అని చెబుతున్న కాంగ్రెస్ పార్టీ.. తమ పొట్ట కొట్టిందని వాపోతున్నారు రైతులు. ఇప్పటికే 2 ఎకరాల్లోపు రైతులకు రైతు బంధు నిధులు జమ చేసినట్లు అధికారిక వర్గాలు చెబుతున్నాయి.

## రసాయన పరిశ్రమలో అగ్ని ప్రమాదం..ముగ్గురికి గాయాలు

**సంగారెడ్డి :** సంగారెడ్డి జిల్లా పటాన్ చెరు మండలం పాశ మైలారంలోని ఓ రసాయన పరిశ్రమలో రియాక్టర్ పేలింది. దాంతో మంటలు భారీగా ఎగిసిపడ్డాయి. అగ్నిప్రమాదంతో ముగ్గురికి తీవ్ర గాయాలు అయ్యాయి. వారిని ఆసుపత్రికి తరలించారు. – సంఘటనా స్థలానికి చేరుకున్న అగ్నిమాపక సిబ్బంది, పోలీసులు అతి కష్టంపై మంటలను అదుపు చేయగలిగారు. మంటలు ఆర్పే ప్రయత్నంలో మరో కంపెనీకి కూడా మంటలు వ్యాపించాయి

## మరోసారి ఏనుగుల గుంపు హల్ చల్

**తిరుపతి :** తిరుపతి జిల్లా చంద్రగిరి మండలం, యల్లంపల్లిలో ఏనుగుల గుంపు భీభత్సం సృష్టించాయి. అర్ధరాత్రి ఏనుగుల గుంపు స్వైర విహారం చేసి పంట పొలాలను నాశనం చేశాయి. పంట పొలాల వద్ద రాత్రి కాపలా ఉన్న రైతు మనోహర్ రెడ్డి పై ఏనుగులు గుంపు దాడి చేశాయి. ఏనుగుల అరుపులు విన్న గ్రామస్తులు పొలాల వద్దకు చేరుకుని డప్పులు కొడుతూ కేకలు వేయడంతో ఏనుగులు గుంపు సమీపంలోని అటవి ప్రాంతంలోకి వెళ్లాయి. ఏనుగుల దాడి నుండి ప్రాణాలతో బయటపడిన రైతు మనోహర్ రెడ్డికి కుడి చెయ్యి విరగడంతో గ్రామస్తులు హుటాహుటిన తిరుపతి రుయా ఆసుపత్రికి తరలించారు. నెల రోజులుగా 18 ఏనుగుల గుంపు చుట్టుపక్కల గ్రామాలలో పంట పొలాలు నాశనం చేస్తున్నాయని, గ్రామం విడిచి వెళ్లిపోవాల్సి వస్తుందని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

## రైతు మాఫీ దిశగా వ్యూహాలు



**హైదరాబాద్ :** తెలంగాణ ప్రభుత్వం రైతులకు శుభవార్త చెప్పింది. ఎన్నికల సమయంలో తాము అధికారంలోకి వస్తే రైతులు తీసుకున్న రూ.2 లక్షల వరకు రుణాలు మాఫీ చేస్తామని ప్రకటించింది. అధికారంలోకి వచ్చి రెండు నెలలు పూర్తయినందున హామీలు నెరవేర్చడంపై రేవంత్ సర్కార్ దృష్టిపెట్టింది. ఈ క్రమంలో రుణమాఫీ విషయంలో కీలక నిర్ణయాలు తీసుకుంటోంది. ఈ క్రమంలో కీలక అప్‌డేట్ బయలకు వచ్చింది. ఇందుకు కార్యాచరణ సిద్ధం చేస్తోంది. రైతు రుణమాఫీ అనేది కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీల్లో కీలకమైనది. ఇది అమలు చేయని కారణంగానే గత బీఆర్ఎస ప్రభుత్వం ఓడిపోయింది. ఇప్పుడు కాంగ్రెస్ అమలు చేయకుంటే సర్కార్‌కు ఇబ్బందులు తప్పవు. రైతుల నుంచి తీవ్ర వ్యతిరేకత వస్తుంది. అందుకే వీలైనంత త్వరగా రుణాలు మాఫీ చేయాలని ప్రభుత్వం భావిస్తోంది. మరోవైపు రుణమాఫీపై లక్షల మంది ఆశలు పెట్టుకున్నారు. ఇటీవల బడ్జెట్‌ప్రసంగంలోనూ డిప్యూటీ సీఎం, ఆర్థిక మంత్రి భట్టి విక్రమార్క కీలక వ్యాఖ్యలు చేశారు. త్వరలోనే రుణమాఫీ జరుగుందని ప్రకటించారు. ఈ క్రమంలో ధరణి కమిటీ సభ్యుడు ఎం.కోదండరెడ్డి రైతు రుణమాఫీపై కీలక విషయాన్ని వెల్లడించారు. రైతులకు ఇచ్చిన మాటకు కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉందని తెలిపారు. అధికారులు రైతుల రుణాల వివరాలు సేకరిస్తున్నారని చెప్పారు. పూర్తి సమాచారం సేకరించగానే రుణ మాఫీ జరుగుతుందని వెల్లడించారు. ఇప్పటికే రెండు హామీలు అమలు చేస్తున్న సర్కార్, మరో రెండు హామీలు గృహజ్యోతి, రూ.500లకే గ్యాస్ హామీలు నెరవేర్చేందుకు సిద్ధమైంది. తాజాగా రుణ మాఫీకి కూడా కసరత్తు ప్రారంభించింది.

## బాసరలో ఘనంగా వసంత పంచమి ఉత్సవాలు

**నిర్మల్ :** నిర్మల్ జిల్లా బాసర సరస్వతి అమ్మవారి ఆలయంలో నేడు వసంత పంచమి ఉత్సవాలు అంగరంగ వైభవంగా జరుగుతున్నాయి. చదువుల తల్లి సరస్వతి అమ్మవారి జన్మదినం సందర్భంగా సరస్వతి అమ్మవారిని దర్శించుకునేందుకు వివిధ రాష్ట్రాల నుంచి భక్తులు భారీ సంఖ్యలో తరలివస్తున్నారు. భక్తులు భారీ సంఖ్యలో తరలి రావడంతో అమ్మవారి ఆలయమంతా కూడా సరస్వతీ నామ సర్వంతో మారుమోగుతుంది. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ఉండేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు ఆలయ అధికారులు.

## మన్మద్‌లో సరస్వతి విగ్రహ ఆవిష్కరణ



మండలం మన్మద్ గ్రామంలో జెడ్పిఎస్ఎస్ హై స్కూల్ లో 1995-96 పూర్వ విద్యార్థులు సరస్వతి దేవి విగ్రహానికి దాతలుగా నిలవడంతో పాఠశాలలో సరస్వతి విగ్రహ ఆవిష్కరణ 1995-1996 పూర్వ విద్యార్థులు, ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా మాజీ జెడ్పి చైర్మన్ లోలం శ్యాంసుందర్,పిఎసిఎస్ చైర్మన్ సిరిపురం రత్నాకర్ రావు, ఎంపీపీ లలిత భోజన్న, ఎంఈఓ చంద్రకాంత్, ఆధ్వర్యంలో అర్చకులు లక్ష్మీనరసింహ, చదువుల తల్లి సరస్వతి దేవి విగ్రహానికి ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచులు శేఖర్ రెడ్డి ముత్తా గౌడ్,లక్ష్మణ్ పటేల్, పిఎసిఎస్ డైరెక్టర్ బండి ప్రశాంత్ గ్రామ అభివృద్ధి కమిటీ సభ్యులు, పాఠశాల సిబ్బంది, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

## సేవాలాల్ మహారాజ్ జయంతి వేడుకలకు మేయర్ కు ఆహ్వానం



**వాస్తవ నేస్తం,కుత్బుల్లాపూర్:** నిజాంపేట్ 20వ డివిజన్ కార్పొరేటర్ బాలాజీ నాయక్, ఎన్ఎంసి బిఆర్ఎస్ వైస్ ప్రెసిడెంట్ రాములు నాయక్, సేవాలాల్ బంజారా సేవ సంఘం సభ్యులుతో నేడు మర్యాదపూర్వకంగా కలిసిన మేయర్ కోలన్ నీలా గోపాల్ రెడ్డి, సీనియర్ నాయకులు కోలన్ గోపాల్ రెడ్డి. ఈ సందర్భంగా ఈనెల 15న సేవాలాల్ మహారాజ్ జయంతి సందర్భంగా వారి ఆధ్వర్యంలో నిర్వహించే జయంతి వేడుకలకు ముఖ్య అతిధులుగా మేయర్ కోలన్ నీలా గోపాల్ రెడ్డి హాజరు కాగలరని ఆహ్వానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సభ్యులు రాంచందర్ నాయక్, రవి నాయక్, గోపాల్ నాయక్, రవి నాయక్, పాండు నాయక్, గోపాల్ నాయక్, ఇతర ముఖ్య సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## మేడ్చల్ మున్సిపల్ కమిషనర్ నాగిరెడ్డి ని కలిసిన కౌన్సిలర్

**వాస్తవ నేస్తం,కూకట్పల్లి:** మేడ్చల్ మున్సిపల్ నుండి ఫిర్జాధిగూడ మున్సిపల్ కమీషనర్ గా బదిలీ అయినందుకు టిఎస్విఎస్ త్రిలేశ్వర్ రావు ని మర్యాద పూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించి వీడ్కోలు శుభాకాంక్షలు తెలియజేసిన మేడ్చల్ మున్సిపాలిటీ 23వ వార్డు కౌన్సిలర్ కౌడే మహేష్ కురుమ. తదనంతరం భువనగిరి మున్సిపల్ నుండి బదిలీ పై మేడ్చల్ మున్సిపల్ కమిషనర్ గా భాధ్యతలు చేపట్టిన నాగిరెడ్డి ని మర్యాద పూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేసిన మేడ్చల్ మున్సిపాలిటీ 23వ వార్డు కౌన్సిలర్ కౌడే మహేష్ కురుమ.



## ముత్యాలమ్మ తల్లిని దర్శించుకున్న డిప్యూటీ మేయర్



**వాస్తవ నేస్తం,కుత్బుల్లాపూర్:** నిజాంపేట్ మునిసిపల్ కార్పొరేషన్ పరిధిలో 7వ డివిజన్ 191 ఎన్టీఆర్ నగర్ కాలనీ వాసుల కోరిన కోరికలు నెరవేరుస్తూ కొంగుబంగారంగా పూజలు అందుకుంటున్న ముత్యాలమ్మ అమ్మవారి 2వ వార్షికోత్సవ కార్యక్రమానికి నేడు డిప్యూటీ మేయర్ ధనరాజ్ యాదవ్, స్థానిక కార్పొరేటర్ ప్రణయ ధనరాజ్ యాదవ్ ముఖ్య అతిథిగా హాజరై అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా డిప్యూటీ మేయర్ మాట్లాడుతూ అమ్మవారి దయతో ప్రజలంతా సుఖ సంతోషాలతో అష్టైశ్వర్యాలతో జీవించాలన్నారు. ఈ కార్యక్రమంలో 191 ఎన్టీఆర్ ముత్యాలమ్మ తల్లి ఆలయ చైర్మన్ మంజునాథ్, ప్రెసిడెంట్ పూర్ణ,191 ఎన్టీఆర్ నగర్ కాలనీ ప్రెసిడెంట్ కృష్ణ, కాలనీ వాసులు కొండా బాబు, చారీ,రాజు, లక్ష్మణ్, సతీష్, దుర్గ ప్రసాద్,ఆనంద్, యువ నాయకులు ఆనంద్ రెడ్డి, 191 ఎన్టీఆర్ నగర్ ముత్యాలమ్మ తల్లి ఆలయ కమిటీ సభ్యులు, భక్తులు కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

# కిసాన్ వాణికి ఇరవై ఏళ్లు





**వాస్తవ నేస్తం,ఆదిలాబాద్:** వినోదం విజ్ఞానం సమాచారం అనే త్రిభాష సూత్రం ప్రాదిపదికన పనిచేస్తూ అన్ని వయసులవారిని, అన్ని వర్గాల వారిని అలరిస్తున్న ఏకైక ప్రసార మాధ్యమం ఆకాశావాణి. అలాంటి ఆకాశవాణి ఆదిలాబాద్ కేంద్రం రైతుల సేవలోనూ అనేక సరికొత్త కార్యక్రమాలను రూపొంది ప్రసారం చేస్తోంది. వారిలో సాగుమెళకులపై అవగాహన కల్పించడం కోసం, ఇంకా వ్యవసాయంలో రైతులకు అవసర మైన శాస్త్రీయమైన, ఖచ్చితమైన సమాచారాన్ని వ్యవసాయ శాస్త్రవేత్తలు, అధికారులు, నిపుణుల సలహాలు, సూచనలను ప్రసారం చేస్తోంది. రైతుల కోసం ప్రతేకంగా ఇల్లూ వాకిలి పేరిట ప్రతి రోజు రాత్రి 7.15 ని.లకు ఎన్నో కార్యక్రమాలను అందిస్తూ వచ్చిన ఆకాశవాణి 2004వ సంవత్సరం ఫిబ్రవరి 15 నుండి 'కిసాన్ వాణి' పేరిట రైతుల కోసం సరికొత్త కార్యక్రమాలను రూపొందించి ప్రసారం చేస్తోంది. కేంద్ర వ్యవసాయ, రైతు సంక్షేమ మంత్రిత్వ శాఖ వారి సౌజన్యంతో ఈ కిసాన్ వాణి కార్యక్రమాన్ని ప్రారంభించింది . ఆకాశవాణి ఆదిలాబాద్ కేంద్రం ప్రతి మంగళ, గురు, శనివారాల్లో కిసాన్ వాణి కార్యక్రమాన్ని, ఆది, సోమ, బుధ, శుక్రవారాల్లో ఇల్లూ వాకిలి కార్యక్రమాన్ని రాత్రి 07.15 నుండి 07.45 ని.ల వరకు ప్రసారం చేస్తోంది. ఈ కార్యక్రమంలో ముఖ్యంగా పరిచయాలు, ప్రసంగాలను ప్రసారం చేస్తోంది. అలాగే ప్రత్యక్ష ఫోన్ ఇన్ కార్యక్రమాల ద్వారా రైతుల సందేహాలను కూడా నివృత్తి చేస్తోంది. అధికారులు, శాస్త్రవేత్తలతో మాట్లాడించడమే కాకుండా మేలైన సాగుపద్దతులు పాటించి మంచి దిగుబడులు సాధించి ఆదర్శంగా నిలుస్తున్న రైతుల అనుభవాలను కూడా 'రైతు అంతరంగం' శీర్షికన ప్రసారం చేస్తూ మిగతా రైతులలో స్ఫూర్తిని నింపుతోంది ఆకాశవాణి. అయితే ఆకాశవాణి రైతుల కోసం కిసాన్ వాణి పేరిట ప్రసారాలను ప్రారంభించి ఈ యేడాదితో 20 సంవత్సరాలు పూర్తవుతున్నాయి. కిసాన్ వాణి కార్యక్రమాన్ని ప్రారంభించిన ఫిబ్రవరి 15వ తేదీన అన్ని ఆకాశవాణి కేంద్రాలలో 'రేడియో కిసాన్ దివస్' గా జరుపుకుంటున్నారు. రేడియో కిసాన్ దివస్ సందర్భంగా మంచి దిగుబడులను సాధించి ఆదర్శంగా నిలుస్తున్న రైతులతోపాటు రైతు సేవలో అంకితమై పనిచేస్తున్న వ్యవసాయ అధికారులు, శాస్త్రవేత్తలను కూడా ఆకాశవాణి సత్కరిస్తోంది. కాగా ఇదే స్ఫూర్తితో రానున్న రోజుల్లో కూడా రైతుల కోసం మరిన్ని కార్యక్రమాలను రూపొందించి ప్రసారం ఆకాశవాణి ద్వారా చేస్తామని ఆకాశవాణి ఆదిలాబాద్ కేంద్ర ముఖ్యకార్యక్రమాధికారి రామేశ్వర్ కేంద్రే స్పష్టం చేశారు.

## ఎమ్మెల్యేను కలిసిన నూతన కమిటీ సభ్యులు



**వాస్తవ నేస్తం,కూకట్పల్లి:** 124-డివిజన్ ఆల్విన్ కాలనీ క్రిస్టిన్ గ్రేవియాడ్ నూతన కమిటీ ఎన్నికైన సందర్భంగా కమిటీ సభ్యులు నేడు శేరిలింగంపల్లి ఎమ్మెల్యే ఆరేకపూడి గాంధీ, ఆల్విన్ కాలనీ డివిజన్ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ ని మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నూతన కమిటీ సభ్యులకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఐకమత్యంగా ఉంటూ ఎటువంటి ఇబ్బందులున్నా తన దృష్టికి తీసుకువస్తే వాటి పరిష్కారానికి కృషి చేస్తానని అన్నారు. కార్యక్రమంలో క్రిస్టి యన్ గ్రేవియడ్ ప్రెసిడెంట్ పి.ఇశ్రా యిల్, వర్కింగ్ ప్రెసిడెంట్ యం. రాజు, వైస్ ప్రెసిడెంట్ యం.శామ్యూల్, జనరల్ సెక్రటరీ యం. సత్యరాజు, జాయింట్ సెక్రటరీ యం.పి.రాజు, ట్రెజరర్ గోపి, ఆర్గనైజింగ్ సెక్రటరీస్ నాగభూషణం, దేవదాస్, కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## అయోధ్య బాల రాముని ప్రసాద వితరణ



**వాస్తవ నేస్తం,కోటగిరి:** కల్లూరు గ్రామంలో శ్రీ అయోధ్య బావ్య బాల రామ మందిరము నుండి వచ్చినటువంటి లడ్డు ప్రసాదాన్ని హిందుబంధువులు శ్రీ రామ జయ రామ జయ జయ రామ అంటూ రామనమ సంకిర్తన చేస్తు గ్రామంలో ప్రతి ఇంటికి వెళ్లి దివ్యమైన లడ్డు ప్రసాదాన్ని ప్రతి ఇంటికి పంచిపెట్టడం జరిగింది. ఈ కార్యక్రమంలో వి లింగప్ప,సీఎచ్ రాంరెడ్డి,ఎస్ లింగప్ప,యం రాజుపటల్,వి బస్వంత్ రావు పటేల్,బి రాచప్ప,యస్ వెంకట్ రెడ్డి,హన్మంత్ రావు పటేల్, మక్కయ, మ్ కిరణ్,రాచప్ప జంగం హనుమండ్లు,సిరియల భుమయ్య,మ్ చరణ్, నరేష్ పాల్గొన్నారు.

# కార్మిక సమ్మె వాల్ పోస్టర్లు ఆవిష్కరణ

**వాస్తవ నేస్తం,కోటగిరి:** ఈ నెల 16 వ తేదీన దేశ వ్యాప్తిగా నిర్వహించే కార్మిక సమ్మెను విజయవంతం చేయాలనీ ఎఐటియుసి జిల్లా కార్యదర్శి ఓమయ్య పేర్కొన్నారు. సమ్మెకు సంబందించిన వాల్ పోస్టర్లను ఎంపీడీఓ కార్యాలయ ఆవరణంలో ఆయన ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.....పది సంవత్సరాల కేంద్ర ప్రభుత్వ పాలనలో 104 సంవత్సరాలుగా కార్మికుల పోరాడి సాధించుకున్న 44 చట్టాల్లో 29 చట్టాలను రద్దు చేశారని, స్కీం వర్కర్లను కార్మికులుగా గుర్తించకుండా, కనీస వేతనాలు చేయకుండా అన్యాయం చేస్తున్నారని, రైతు పండించిన పంటకు గిట్టుబాటు జరగకుండా, కేంద్ర ప్రభుత్వం మూడు రైతు వ్యతిరేక నల్ల చట్టాలను రద్దు చేయకుండా, విద్యుత్ సవరణ బిల్లును ఉపసంహారించ కుండా ప్రజలపై భారాలను మోపే ప్రయత్నం చేస్తున్నారని అన్నారు. కార్మికుల కనీస వేతనం 26 వేలకు పెంచాలని పిఎఫ్ ఈఎస్ఐ గ్రాడ్యూటీ చట్టాలను అమలు చేయాలని డిమాండ్ చేశారు. నేపథ్యంలో జరిగే సమ్మెలో కోటగిరి మండలంలోని కార్మికుల పెద్ద సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలన్నారు.కార్యక్రమంలో మధ్యాహ్న భోజన కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి చక్రపాణి, సిపిఐ బాన్సువాడ నియోజకవర్గ కార్యదర్శి రాములు కోటగిరి మండల కార్యదర్శి విఠల్ గౌడ్, ఏఐటీయూసీ మండల నాయకులు నల్లగంగాధర్, బుడాల రాములు, పత్తి శంకర్, హనుమాన్లు, శివరాజు, మస్కుల గంగారం, భూమయ్య పాల్గొన్నారు.



# సేవాలాల్ మహారాజ్ జయంతికి ఏర్పాటులు పకడ్బందీగా చేయాలి - జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్



**వాస్తవ నేస్తం,ఆదిలాబాద్:** ఈ నెల 28 న సంత్ సేవాలాల్ మహారాజ్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ అన్నారు. బుధవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో అధికారులు, బంజారా కమిటీ సభ్యులతో సేవాలాల్ మహారాజ్ 285వ జయంతి వేడుకల నిర్వహణపై సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, సంత్ సేవాలాల్ మహారాజ్ జయంతి వేడుకలను బంజారా సాంప్రదాయ పూజ కార్యక్రమాలతో నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లను సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో నిర్వహించాలని సూచించారు. జయంతి వేడుకలను విజయవంతం చేయాలని అధికారులను ఆదేశించారు. పారిశుధ్య కార్యక్రమాలు, త్రాగునీరు, మొబైల్ టాయిలెట్ బాస్ ఏర్పాటు చేయాలనీ మున్సిపల్ అధికారులను ఆదేశించారు. శాంతి భద్రతలు, వాహన పార్కింగ్ ల ఏర్పాట్లను పోలీస్ యంత్రాంగం నిర్వహించాలని అన్నారు. విద్యుత్ సరఫరాలో ఎలాంటి అంతరాయం కలుగకుండా ముందస్తు ఏర్పాట్లు చేపట్టాలని విద్యుత్ శాఖ అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి ఖుష్బు గుప్త, ఆర్డీఓ స్రవంతి, మైనారిటి సంక్షేమ అధికారి రమేష్ రాథోడ్, వివిధ శాఖల అధికారులు, బంజారా ఉత్సవ కమిటీ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

http://vaasthavanestham.com
# వాస్తవ నేస్తం
తెలుగు దిన పత్రిక
ప్రతి సిరా చుక్కలో - వాస్తవం పక్కా...



# స్థానిక వార్తలు

## ముధోల్ తహసీల్దార్‌గా విట్టల్ బాధ్యతల స్వీకరణ



**వాస్తవ నేస్తం,ముధోల్:** మండల నూతన తహసీల్దార్ గా విట్టల్ బుధవారం బాధ్యతలను స్వీకరించారు. గతంలో నిజామాబాద్ జిల్లా బోధన్ తహసీల్దార్ గా విధులు నిర్వహించి నిర్మల్ జిల్లా ముధోల్ కు బదిలీపై వచ్చారు. భైంసా ఆర్డీఓ కోమల్ రెడ్డి సమక్షంలో ఆయన తహసీల్దార్ గా బాధ్యతలు స్వీకరించారు. ముధోల్ తహసీల్దార్ గా విధులు నిర్వహించిన మహమ్మద్ అతీకొద్దీన్ నిర్మల్ జిల్లా కలెక్టర్ కార్యాలయంలో బదిలీ పై వెళ్లనున్నారు. ఇరువురు తహసీల్దార్ లను ముధోల్ గ్రామస్తులు, మండల వాసులు పలువురు సన్మానించారు. ఈ కార్యక్రమంలో ముధోల్ వాసులు దుర్గాప్రసాద్, సునిల్, పవన్, మురళి గౌడ్, నాగేష్, తదితరులు పాల్గొన్నారు.

## డీఎస్పీగా శ్రీధర్ రెడ్డి బాధ్యతల స్వీకరణ



**వాస్తవ నేస్తం,కోదాడ:** కోదాడ నూతన సబ్ డివిజినల్ పోలీస్ ఆఫీసర్ గా మామిళ్ళ శ్రీధర్ రెడ్డి బుధవారం బాధ్యతలు స్వీకరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. కోదాడ సబ్ డివిజన్ పరిధిలో అందరి సహకారంతో శాంతి భద్రతల పరిరక్షణకు కృషి చేస్తానని అన్నారు. గతంలో ఇక్కడ ఎస్సై గా, సిఐ గా పని చేసిన అనుభవం తనకు ఉందని, అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వారి పట్ల కఠినంగా వ్యవహరిస్తానని తెలిపారు. బాధ్యతలు స్వీకరించిన డీఎస్పీని సబ్ డివిజన్ పరిధిలోని సిఐలు, ఎస్సై లు మర్యాద పూర్వకంగా కలిసి అభినందించారు.

## వేదం స్కూల్ పాఠశాలలో అక్షరాభ్యాసం



**వాస్తవ నేస్తం,లోకేశ్వరం:** వసంత పంచమి సందర్భంగా మండలంలోని వేదం పాఠశాలలో వైష్ణవ పురోహితుడు నరసింహస్వామి ఆధ్వర్యంలో పిల్లలకు అక్షరభ్యాసం కార్యక్రమాలు నిర్వహించారు. చదువుల తల్లి సరస్వతి దేవికి ప్రత్యేక అలంకరణ గావించి ప్రత్యేకంగా పూజ కార్యక్రమాలు నిర్వహించారు. వేదం పాఠశాల సిబ్బంది రమేష్, ఆధ్వర్యంలో సరస్వతి దేవిని ఆరాధించి, మా పిల్లలకు విద్యాబుద్ధులు ప్రసాదించాలని ఆ సరస్వతి దేవిని వేడుకున్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల టీచర్లు, విద్యార్థులు, పాఠశాల పిల్లలు పాల్గొన్నారు.

## గృహజ్యోతి పథకం కోసం ఆన్లైన్ ప్రక్రియ



**వాస్తవ నేస్తం,లోకేశ్వరం:** మండలంలోని కనకాపూర్ గ్రామంలో రాత్రి వేళలో కూడా విద్యుత్ అధికారులు బుధవారం ఉచిత కరెంటు కోసం ఆన్లైన్ నమోదు ప్రక్రియను నిర్వహించారు. ప్రభుత్వం అందిస్తున్న 200 యూనిట్ల ఉచిత కరెంటు పొందేందుకు ప్రజాపాలన దరఖాస్తు నంబర్, రేషన్ కార్డు, ఆధార్ కార్డు, ఫోన్ నెంబర్, వివరాలు తప్పనిసరన్నారు. ప్రభుత్వం నిర్ణీత గడువంటూ ఏమీ ప్రకటించలేదని, ప్రతిఇంటికి తామే వచ్చి నమోదు చేస్తామన్నారు.ఈ కార్యక్రమంలో లైన్మెన్ సాయి, జేఎల్ఎం రవీందర్,విద్యుత్ సిబ్బంది,కంజమర్లు,ఉన్నారు


# ప్రజా పాలనలో భాగస్వామి కావాలనే కాంగ్రెస్ పార్టీలోకి

## బీఎస్పీ పార్టీకి రాజీనామా చేసిన నీలం మధు ముదిరాజ్

**వాస్తవ నేస్తం,పటాన్చెరు:** ప్రజలకు మరింత సేవ చేయడానికి ప్రజా పాలనలో తాను సైతం భాగస్వామి కావడానికి కకార్యకర్తల అభిప్రాయం మేరకు కాంగ్రెస్ పార్టీలోకి చేరుతున్నట్లు, బీఎస్పీ పార్టీకి రాజీనామా చేస్తున్నట్లు నీలం మధు ముదిరాజ్ ప్రకటించారు. సోమవారం నిర్వహించిన కార్యకర్తల సమావేశంలో కాంగ్రెస్ పార్టీలో చేరాలని నిర్ణయించుకున్నట్లు ఆయన వెల్లడించారు. కాంగ్రెస్ పార్టీ తెలంగాణలో నిర్వహించిన ప్రజా పాలనలో భాగస్వామిగా పాలుపంచుకొని ప్రజలకు మరింత సేవ చేయాలని తలంపుతో ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు. ఈనెల 15న నాయకులు, కార్యకర్తలు, ఎన్ఎంఆర్ యువ సేన సభ్యులతో గాంధీభవన్ లో తెలంగాణ కాంగ్రెస్ పార్టీ వ్యవహారాల ఇన్చార్జ్ దీప్దాస్ మున్షి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నట్లు వెల్లడించారు. అరు గ్యారంటీలతో ప్రతి ఇంటికి సంక్షేమం జరుగుతుందన్న తలంపుతో అన్ని వర్గాల ప్రజలకు సమన్యాయం చేస్తూ కాంగ్రెస్ పార్టీ నిర్వహిస్తున్న పాలన పట్ల ఆకర్షితులమై కాంగ్రెస్ లో చేరడానికి నిర్ణయం తీసుకున్నానని అన్నారు. గత అసెంబ్లీ ఎన్నికల్లో తనకు టికెట్ ఇచ్చి ప్రోత్సహించిన బీఎస్పీ పార్టీ నాయకులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. కాంగ్రెస్ లో చేరిన వెంటనే అందరితో కలుపుగోలుగా ఉంటూ కలిసికట్టుగా కాంగ్రెస్ పార్టీ అభివృద్ధికి కృషి చేస్తూ ప్రజలకు మరింత సేవ చేయడానికి ప్రణాళిక బద్ధంగా పనిచేస్తానని స్పష్టం చేశారు.

**వైద్య,ఆరోగ్యశాఖ మంత్రిని కలిసిన నీలం మధు ముదిరాజ్..**

ఎన్ఎంఅర్ యువసేన వ్యవస్థాపక అధ్యక్షుడు నీలం మధు ముదిరాజ్ మంత్రి దామోదర రాజనర్సింహను



మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా పుష్పగుచ్ఛం అందించి మంత్రిని శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా నీలం మధు కాంగ్రెస్ పార్టీలో చేరిక పట్ల మంత్రి దామోదర రాజనర్సింహ సానుకూలత వ్యక్తం చేస్తూ పార్టీ లోకి రాకను స్వాగతించారు. యువ నాయకుడు నీలం మధు ముదిరాజ్ కాంగ్రెస్ పార్టీలో చేరడం పార్టీకి శుభపరిణామమన్నారు. నీలం మధు రాకతో పార్లమెంట్ ఎన్నికల్లో మెదక్ నియోజక వర్గంలో పార్టీకి మేలు చేకూరుతుందన్నారు. పటాన్ చెరు నియోజకవర్గంలో పార్టీ బలోపేతానికి కృషి చేస్తూ నాయకులు, కార్యకర్తలతో ఐక్యమత్యంతో పని చేయాలని సూచించారు. మెదక్ పార్లమెంటు పరిధిలో కాంగ్రెస్ జెండా ఎగురవేయడంలో తన వంతు పాత్రను సక్రమంగా నిర్వహిస్తానని తెలిపారు. మంత్రి సహకారంతో ప్రజల పాలనలో బాగస్వామినై ప్రజల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తూ ప్రజలకు సేవ చేస్తానని, పటాన్ చెరు నియోజకవర్గ అభివృద్ధికి పాటుపడతానని స్పష్టం చేశారు.

## కరెన్సీ కట్టలు...
## శవాల గుట్టలు...

తరతరాలకు
తరగని కోట్లకోట్ల
ఆస్తులు ఆర్జించిన
కొందరు శ్రీమంతులు
శయనించేది....
కరెన్సీ కట్టల మీద ...

రక్తదాహం తీరని
రాజ్యకాంక్ష గల
కొందరు
రాక్షస రాజులు
సామ్రాజ్యవాదులుజి
శయనించేది...
శవాల గుట్టల మీద...



కానీ...
విధి వక్రిస్తే...
కాలమే కన్నెర్రజేస్తే...
రెప్పపాటున
కుప్పకూలిపోతాయి
రాజవైభోగాలు...
రాజమందిరాలు...
స్వర్ణ సింహాసనాలు...
రాజుల సామ్రాజ్యాలు...
రాజుల రంగుల స్వప్నాలు...

**పోలయ్య కవి కూకట్లపల్లి**
**అత్తాపూర్... హైదరాబాద్**

# ప్రభుత్వ భూములు కబ్జా చేస్తూ రోడ్డు నిర్మాణాలు ఎలా..?

## కబ్జాదారుల పై చర్యలు తీసుకోవాలని గ్రామస్తుల డిమాండ్

**వాస్తవ నేస్తం,పటాన్చెరు:** జిన్నారం ను అనుకొని ఉన్న ఊట్ల రెవెన్యూ పరిధిలో ప్రభుత్వ అనుమతులు లేకుండా అక్రమంగా వెంచర్లు ఏర్పాటుచేసి అమాయక ప్రజలను మోసం చేసి సొమ్ము చేసుకుంటున్నారు అని వాదనలు వినిపిస్తున్నాయి. ఇంత జరుగుతున్న కూడా ఎవరు పట్టించుకోకపోవడంతో ఎవరి వాటా ఎంత అనే ప్రశ్నలు వ్యక్తం అవుతున్నాయి. ఊట్ల రెవెన్యూ పరిధి లో ని దొంగ సారని కుంటాను మాయం చేసి అక్రమార్కుల కు రోడ్లు వేసి రాత్రికి రాత్రి కుంటలు మాయం చేసి వెంచర్లు చేసి కాసులు దండుకుంటున్నారు అని ప్రజలు చర్చించుకుంటున్నారు. ఈ సందర్భంగా పలువురు గ్రామస్తులు మాట్లాడుతూ.. ప్రభుత్వ భూములు కాపాడాలని ఒకపక్క ఉన్నతాధికారులు ఆదేశాలు ఇస్తుంటే, కొందరి అధికారుల నిర్లక్ష్యంతో ప్రభుత్వ భూములు కబ్జా అవుతున్నాయి అన్నారు. వీరిపై చర్యలు తీసుకోకుంటే జిల్లా కలెక్టర్కు ఫిర్యాదు





చేస్తామన్నారు. గ్రామ ప్రజలు, నాయకులు కోరబోయిన నరేష్, ప్రతాప్ రెడ్డి, బండి మహేందర్, శ్రీనివాస్ యాదవ్, ఎనగన్ల నరేందర్, బుక్క శ్రీకాంత్, రోయపల్లి రవి, పలనాటి శ్రీనివాస్, ఏర్పుల అశోక్, తదితరులు పాల్గొన్నారు.

# బాసరలో ఘనంగా వసంత పంచమి వేడుకలు

## చదువుల తల్లి చెంత భక్తుల సందడి

## భక్తులతో కిటకిటలాడుతున్న బాసర సరస్వతి ఆలయం






**వాస్తవ నేస్తం,ముధోల్:** నియోజకవర్గంలోని బాసర జ్ఞాన సరస్వతి ఆలయంలో అక్షరాభ్యాసకార్యక్రమాలు అట్టహాసం గా ప్రారంభమయ్యాయి. ఆలయంలో వసంతపంచమి ఉత్సవాలు అమ్మవారి ప్రత్యేక పూజలతో బుధవారం తెల్లవారుజాము నుంచే ప్రారంభమయ్యాయి. చదువుల తల్లిని దర్శించుకునేందుకు భక్తులు భారీగా పోటెత్తారు. అమ్మవారి సన్నిధిలో భక్తులుతమ చిన్నారులకు అక్షరాభ్యాసాలు జరిపించడానికి వేలాదిగా తరలి వచ్చారు. ఇందు కోసం ఆలయఅధికారులు ప్రత్యేక ఏర్పాట్లుచేశారు. ప్రత్యేకంగా క్యూలైన్లు, అక్షరాభ్యాస టికెట్ కౌంటర్లు ఏర్పాటుచేశారు. తెల్లవారుజామున రెండుగంటలకు అమ్మవారికి అభిషేకం, ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరంమూడు గంటల నుంచిఅక్షర శ్రీకార పూజలను అర్చకులు ప్రారంభించారు. ఎలాంటి ఘటనలుజరగకుండ ాపోలీసులు భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు. బాసర సరస్వతీ ఆలయాన్ని విద్యుత్ దీపాలతో అందంగా ముస్తాబు చేశారు. ఆలయ గోపురాలు, తదితరప్రాంతాల్లోను విద్యుత్ దీపాలు ఏర్పాటు చేశారు. అయితే,అక్షరాభ్యస క్రతువుకు సుమారు ఆరు గంటల సమయం, అమ్మవారి దర్శనం కోసం మూడు గంటల సమయం పడుతోంది.

**సరస్వతి అమ్మవారికి పట్టు వస్త్రాలు సమర్పించిన ఎంపీ, ఎమ్మెల్యే..**

చదువుల తల్లి కొలువుదీరిన బాసర శ్రీ జ్ఞాన సరస్వతి అమ్మవారి సన్నిధిలో బుధవారం వసంత పంచమిని పురస్కరించుకుని స్థానిక ఎమ్మెల్యే రామారావు పటేల్ ఆదిలాబాద్ ఎంపీ సోయం బాపూరావు, ఎమ్మెల్సీ దండే విఠల్ అమ్మవారికి పట్టు వస్త్రాలు సమర్పించారు. తెల్లవారుజామున అమ్మవారికి నిర్వహించిన అభిషేక పూజలో సైతం పాల్గొన్నారు. వీరితో మాజీ ఎంపీ రమేష్ రాథోడ్, స్థానిక నాయకులు, భక్తులు పెద్ద మొత్తంలో పాల్గొన్నారు.

# సాయిధరమ్ తేజ్ కామెంట్స్



రోడ్డు ప్రమాదాలు జరగకుండా అవేర్‌నెస్‌తో వుండాలని అన్నారు సుప్రీమ్ హీరో సాయిధరమ్ తేజ్. జాతీయ రోడ్డు భద్రతా మాసోత్సవాల్లో భాగంగా సోమవారం హైదరాబాద్ ట్రాఫిక్ పోలీస్ (వెస్ట్ జోన్) ఆధ్వర్యంలో బంజరా హిల్స్‌లోని సుల్తాన్ ఉల్ ఉలూమ్ ఎడ్యుకేషనల్ సోసైటీ ఆడిటోరియంలో రహదారి భద్రతా చైతన్య సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి విశిష్ట అతిథిగా హాజరయ్యారు కథానాయకుడు సాయిధరమ్ తేజ్. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రోడ్డు ప్రమాదం నుంచి కోలుకున్న తనకు ఇది రెండో జీవితమని తెలిపారు. ప్రమాదం నుంచి బయపడటానికి హెల్మెట్ కారణమైందని, అభిమానులు, మీలాంటి వాళ్లు, ప్రేక్షకుల ఆశీస్సులతో ఈ రోజు మీ ముందు ఇలా నిలబడ్డానికి కారణమని చెప్పారు. తప్పకుండా టూవీలర్ డ్రైవ్ చేసే వాళ్లంతా హెల్మెట్‌ను తప్పక ధరించాలని, కార్లు డ్రైవ్ చేసే వారు సీటు బెల్ట్‌లు విధిగా ధరించాలని, ఈ సందర్భంగా ఆయన కోరారు. చాలా మంది ట్రాఫిక్ రూల్స్ పాటించడంలో నిర్లక్ష్యంగా వుంటున్నారని, డ్రైవింగ్‌లో వున్నప్పుడు సేఫిటిని మరిచిపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. తప్పకుండా అందరూ ట్రాఫిక్స్ రూల్స్ పాటించాలని కోరారు. అలాగే మద్యం తాగినప్పుడు డ్రైవింగ్ చేయడం చాలా ప్రమాదకరమని తెలిపారు. అందరూ ట్రాఫిక్ పోలీసులకు సహకరిస్తూ, ట్రాఫిక్స్ నిబంధనలు పాటించాలని తెలిపారు సాయిధరమ్ తేజ్. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హైదరబాద్ నగర పోలీసు కమిషనర్ కొత్తకోట శ్రీనివాస రెడ్డితో పాటు ట్రాఫిక్ అదనపు పోలీసు కమిషనర్ విశ్వప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# నేనొచ్చేస్తున్నానంటున్న సామ్



అందరూ బావుండాలి... అందులో నేనుండాలి అనుకుంటుంది సమాజం. ఈ బాగోగుల ప్రస్తావన వచ్చినప్పుడు సామాన్యుల గురించే ఇంతగా ఆలోచించేవారు, తాము ఆరాధించే నటీనటుల విషయంలో ఇంకా పర్టిక్యులర్‌గా ఉంటారు.అందులోనూ అందాల భామల టాపిక్ వస్తే ఇంకాస్త శ్రద్ధ చూపిస్తుంటారు. అది ఏ రేంజ్‌లో ఉంటుందో నన్నడగండి నేను చెబుతాను అని అంటున్నారు సమంత. కమింగ్ సూన్ అంటూ ఫ్యాన్స్ కి గుడ్ న్యూస్ చెప్పిన సామ్ గురించి విశేషాలు చూసేద్దాం రండి... అందరూ బావుండాలి... అందులో నేనుండాలి అనుకుంటుంది సమాజం. ఈ బాగోగుల ప్రస్తావన వచ్చినప్పుడు సామాన్యుల గురించే ఇంతగా ఆలోచించేవారు, తాము ఆరాధించే నటీనటుల విషయంలో ఇంకా పర్టిక్యులర్‌గా ఉంటారు. అందులోనూ అందాల భామల టాపిక్ వస్తే ఇంకాస్త శ్రద్ధ చూపిస్తుం టారు. అది ఏ రేంజ్‌లో ఉంటుందో నన్నడగండి నేను చెబుతాను అని అంటున్నారు సమంత. కమింగ్ సూన్ అంటూ ఫ్యాన్స్ కి గుడ్ న్యూస్ చెప్పిన సామ్ గురించి విశేషాలు చూసేద్దాం రండి... యశోద పోస్ట్ ప్రొడక్షన్ టైమ్‌లోనే హెల్త్ ఇష్యూస్ గురించి అనౌన్స్ చేశారు సమంత. ఆ తర్వాత యాక్టింగ్‌కి ఫుల్‌స్టాప్ పెట్టేసిన ఆమె శాకుంతలం సమయంలో మాత్రం పబ్లిసిటీలో కనిపించారు. ఆ తర్వాత యాక్టింగ్‌కి కామా పెట్టి రెస్ట్ తీసుకున్నారు. ఓ వైపు హెల్త్ ఇష్యూస్, ఇంకోవైపు చాలా నమ్మకం పెట్టుకున్న శాకుంతలం ప్రాజెక్ట్ ఫ్లాప్ కావడం సమంతను ఇబ్బందికి గురిచేశాయి. ఆ టైమ్‌లో ఆమెకు హోప్ ఇచ్చిన ఖుషి. సక్సెస్‌తో పాటు, టీమ్ అందరితోనూ సామ్‌కి ఉన్న అసోసియేషన్‌తో ఎక్కువ కోలుకున్నారు. అదే ఆనందంతో నార్త్ లో సిటాడెల్‌ని కూడా పూర్తి చేశారు సామ్. కొంచెం పని, కొంచెం హీలింగ్ అంటూ కంటిన్యూ అయింది ఆమె జర్నీ.



# మహేష్‌తో తమిళ దర్శకుడు?

సూపర్ స్టార్ మహేష్ గుంటూరు కారం తర్వాత తన తర్వాత సినిమా రాజమౌళితో చేస్తున్నాడని తెలిసిందే. కె.ఎల్ నారాయణ నిర్మిస్తున్న ఈ సినిమాకు మహేష్ దాదాపు 2 ఏళ్ల పాటు డేట్స్ ఇచ్చేసినట్టు తెలుస్తుంది.ఈమధ్యలో ఏదైనా ఒకటి రెండు నెలలు గ్యాప్ తప్ప మిగతా అంతా రాజమౌళిసినిమా కోసమే పనిచేయనున్నాడు మహేష్. ఇదిలాఉంటే ఈ సినిమాకు తన టీం ని మార్చి సర్ ప్రైజ్ చేశాడు రాజమౌళి. ఈ సినిమా కోసం ఇప్పటికే లొకేషన్స్ వేట మొదలు పెట్టిన రాజమౌళి త్వరలోనే సినిమాకు సంబందించిన వర్క్ షాప్ మొదలు పెడతారని తెలుస్తుంది. మహేష్ ఈ సినిమా పూర్తి చేయాలంటే ఎలా లేదన్నా 3 ఏళ్లు అవుతుంది. ఆ తర్వాతనే మరో సినిమా గురించి ఆలోచించాల్సి ఉంటుంది. అయితే ఓ పక్క రాజమౌళి తో సినిమాకు రెడీ అవుతున్న మహేష్ తో సినిమా చేసేందుకు తమిళ దర్శకుడు లింగు సామి ప్రయత్నిస్తున్నాడని తెలుస్తుంది. అప్పట్లో పందెం కోడి లాంటి సినిమాలు చేసిన లింగు సామి ఈమధ్య అంతగా ఫాం లో లేడు. అదీగాక లాస్ట్ ఇయర్ రాం తో చేసిన ది వారియర్ ఫ్లాప్ అయ్యింది. ఈ టైం లో మహేష్ తో సినిమా అంటే సూపర్ స్టార్ ఒప్పుకునే ఛాన్స్ లేదు. అయితే మహేష్ ఎలాగు ఛాన్స్ ఇవ్వడని తెలిసి అతనితో సినిమా చేయడం వేస్ట్ అని తిరిగి మహేష్ మీదే నెగిటివ్ కామెంట్స్ చేస్తున్నాడట లింగుసామి. ఈ కామెంట్స్ సూపర్ స్టార్ ఫ్యాన్స్ దాకా వేళ్తే మాత్రం డైరెక్టర్ ని ఆడుకోవడం గ్యారెంటీ. మహేష్ ఇప్పుడున్న బిజీ షెడ్యూల్ లో ఎవరికీ అంత తేలికగా డేట్స్ ఇచ్చే పరిస్థితి లేదు. రాజమౌళిసినిమా తర్వాత ఇక మహేష్ ని అందుకోవడం కూడా కష్టమే అని చెప్పొచ్చు.



# సాయిపల్లవికి నాగచైతన్య లవ్ ప్రపోజల్..

నటుడు నాగచైతన్య వాలెంటైన్స్ రోజున ఫ్యాన్స్‌కు సర్?ప్రైజ్ ఇచ్చాడు. ఇన్‌స్టాగ్రామ్‌లో ఆయన ఒక వీడియో విడుదల చేశారు. అందులో హీరోయిన్ సాయి పల్లవికి లవ్ ప్రపోజల్ చేస్తున్నట్లు ఉంది. అసలు విషయం ఏమిటంటే దర్శకుడు చందూ మొండేటి కాంబినేషన్‌లో వీరిద్దరూ 'తండేల్' చిత్రంలో నటిస్తున్న విషయం తెలిసిదే. బన్నీ వాసు నిర్మిస్తున్న ఈ చిత్రానికి దేవిశ్రీ ప్రసాద్ స్వరాలు అందిస్తున్నారు. కొద్దిరోజుల క్రితం స్పెషల్ గ్లింప్స్‌ను మేకర్స్ విడుదల చేశారు. అందులో ఓ డైలాగ్? ప్రస్తుతం నెట్టింట తెగ వైరల్ అవుతుంది. ఈ డైలాగ్‌తో ఇన్‌స్టాలో లెక్కలేనన్ని రీల్స్ వచ్చాయి. ఇప్పుడు నాగచైతన్య కూడా సాయి పల్లవితో ఒక రీల్ చేశాడు. బుజ్జి తల్లి వచ్చేస్తున్నా కదే.. కాస్తా నవ్వవే అంటూ వాలెంటైన్స్ డే విషెష్ చెప్పాడు. తండేల్ గ్లింప్స్ పట్ల వస్తున్న రెస్పాన్స్ తనకు చాలా థ్రిల్లింగ్ ఉన్నట్లు నాగచైతన్య చెప్పాడు. దానిపై నెటిజన్లు రీల్స్ చేయడం మరింత సంతోషాన్ని ఇచ్చిందని పేర్కొన్నాడు. దీంతో అందరిలా తాము కూడా ఒక రీల్ చేయాలని నిర్ణయించుకొని వాలెంటైన్స్ డే రోజున అందిస్తున్నట్లు ఆయన తెలిపాడు



Vaasthava Nestham Telugu daily: Printed, Published Edited and Owned by: SYED QAMAR, Village: Adegonv ( K ), MDL: Ichoda, Dist: Adilabad, State: Telangana, Pin Code: 504307, Printed at AR printers, Village: Adegonv ( K ), MDL: Ichoda, Dist: Adilabad, State: Telangana, Pin code: 504307, TITLE CODE: TELMUL/2023/85744, EDITOR: SYED QAMAR Contact Number: 8099779988, Email: vntelugudaily@gmail.com, vaasthavanestham.com